
18 సూర్య
www.suryaa.com
18 వ వసంతంలోకి ...
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
శనివారం 23 నవంబర్ 2024 పేజీలు : 10

# శరణుఘోషతో మార్మోగిన రామన్నగూడ

## -పెద్దోళ్ల దయాకర్ ఆధ్వర్యంలో అయ్యప్పపడి పూజ





చేవెళ్ల, మేజర్‌న్యూస్ (నవంబర్ 22)ః స్వామియే శరణం అయ్యప్ప.... శరణం శరణం అయ్యప్ప.... స్వామి శరణం అయ్యప్ప అంటూ అయ్యప్ప స్వామి నామస్మరణతో రామన్నగూడ గ్రామం మార్మోగింది. చేవెళ్ల మండల పరిధిలోని రామన్నగూడ గ్రామానికి చెందిన పెద్దోళ్ల దయాకర్ మొదటిసారి అయ్యప్ప స్వామి మాల ధరించడంతో శుక్రవారం గ్రామంలో మిగతా 4లో

నార్సింగి మున్సిపాలిటీలో

# ముడుపుల మత్తులో అధికారులు..!

- అక్రమ నిర్మాణాలను అరికట్టడంలో యంత్రాంగం వైఫల్యం
- నార్సింగి మున్సిపాలిటీ వట్టినాగులపల్లి వివేకానంద నగర్ కాలనీ వీకర్ సెక్షన్ కాలనీలో అడ్డగోలుగా అక్రమ నిర్మాణాలు
- ఏకంగా 7, 8 అంతస్తుల భవంతుల కట్టడాలు
- చర్యలు తీసుకోవడంలో మౌనం వహిస్తున్న అధికారులు
- ప్రమాదాలు జరిగితేనే అధికారులు నిద్ర లేస్తారా అంటూ స్థానికుల ప్రశ్న..!



నార్సింగి మున్సిపాలిటీ గౌలిదొడ్డి వద్ద వెలసిన అక్రమ నిర్మాణం

గండిపేట్, మేజర్‌న్యూస్ (నవ ంబర్ 22) : నార్సింగి మున్సిపాలిటీలో అక్రమ నిర్మాణాలను అడ్డుకోవడంలో అధి కారులు, ప్రజా ప్రతినిధులు పూర్తిగా విఫల మవు తున్నారు. మున్సిపాలిటీలో నిబందనలకు విరుద్ధంగా ఎన్ని నిర్మాణాలు చేపట్టినా అధికారులు చూసి చూడనట్లు వ్యవహ రిస్తు న్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రధానంగా మాజీ మున్ని పల్ చైర్మెన్ భర్త అండదండలతో అడ్డగోలుగా నిర్మాణాలను చేపట్టినట్లు పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. మున్సి పాలిటీ పరిధిలోని 60 గజాలస్థలాల్లో నిబంధనలకు విరు ద్ధంగా 6, 8 అంతస్తుల భవనాలను అడ్డగోలుగా నిర్మి స్తున్నా రు. రోజురోజుకు 60 గజాల స్థలాలు సిద్ధికి నగర్‌లా తయా రువుతున్నట్లు స్థానికులు తెలుపుతున్నారు. ఇలా బహుళ అంతస్తుల నిర్మాణాలు చేపట్టడం వల్ల ఎప్పుడు ఎలాంటి ప్రమాదం చోటు చేసుకుం టుందోనని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. మిగతా 2లో

# పడిపూజలో ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్..

మణికొండ, మేజర్ న్యూస్(నవంబర్ 22)ః

మణికొండ మున్సిపల్‌లోని ఎల్ఐజి కాలనీ ప్రేమ్ దాస్ గౌడ్ గురుస్వామి ఆద్వర్యంలో ఏర్పాటుచేసిన 18వ పడిపూజ కార్యక్రమంలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ పాల్గొని అయ్యప్ప స్వామి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.



అధికారులు సమన్వయంతో పనిచేసి

# సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయాలి

## వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్ 21):అధికారులు సమన్వయంతో పనిచేసి సమస్యలు పరిష్కరించే దిశగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు.శుక్రవారం కలెక్టరేటులోని సమావేశ మందిరంలో ధరణి, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే, పాఠశాల తనిఖీలు తదితర అంశాలపై తహసిల్దారులు, ఎంపీడీవోలు, ఎంఈఓ లు, మున్సిపల్ కమిషనర్లతో ఆయన సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టే పథకాలను అమలు పరచాలన్నారు. అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించే క్రమంలో తమ దృష్టికి వచ్చిన సమస్యలను ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహించి పరిష్కరించే దిశగా కృషి చేయాలని తెలిపారు. వసతి గృహాలు, పాఠశాలలో ఖచ్చితంగా సన్న బియ్యాన్ని అందించి నాణ్యమైన భోజనాన్ని అందించాలని తెలిపారు. మండల ప్రత్యేక అధికారులు వారానికి 3 సమయాల్లో విద్యార్థులతో కలిసి భోజనం చేయాలని ఆయన ఆదేశించారు. నీటి సమస్య లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, భవణాల్లోని మరమ్మత్తులు చేపట్టాలని తెలిపారు.సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను వేగవంతం చేయాలని ఆయన తెలిపారు. సర్వే నిర్వహించిన అనంతరం ఫారాలను తప్పనిసరిగా ఎంపీడీవో కార్యాలయాలకు అందించేందుకు ఎన్యుమరేటర్లకు సూచించాలని తెలిపారు. వైద్య అధికారులు, సిబ్బంది పాఠశాలను, వసతి గృహాలను సందర్శించి విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి వైద్య సేవలు అందించాలని తెలిపారు.ధరణి పెండింగ్ సమస్యలు పారదర్శకంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ధాన్యాన్ని సేకరించాలని అధికారులకు సూచించారు. అధికారులు క్షేత్ర స్థాయిలో కేంద్రాలను సందర్శించి టార్పిలీన్, గోనె సంచుల కొరత లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి, డిఆర్డిఓ శ్రీనివాస్ ,డిఇఓ రేణుకా దేవి, సిపిఓ అశోక్, వికారాబాద్ ఆర్డిఓ వాసు చంద్ర,వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# ముగిసిన విద్యార్థుల అంతర్ కళాశాలల క్రీడలు




రాజేంద్రనగర్ (మేజర్ న్యూస్ )ప్రపంచంలో అధిక జనాభా కలిగి ఉన్న భారతదేశం క్రీడల్లో వెనుకబడి ఉండడం శోచనీయం అని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి, ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య అన్నారు. అన్ని విద్యా విధానాలు క్రీడల ప్రాధాన్యతని నొక్కి చెబుతున్నప్పటికీ దానికి తగిన ఆచరణ ఉండటం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తుండడం అభినం దనీయమని అన్నారు. రానున్న సంవత్సరాలలో విశ్వవిద్యాలయం బడ్జెట్ లో క్రీడలకి కేటాయింపులు పెంచడానికి చర్యలు తీసు కుంటామని వివరించారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం అంతర్ కళాశాల క్రీడలు, ఆటల పోటీలు ముగింపు కార్యక్రమంలో ఉపకులపతి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమం రాజేంద్రనగర్ లోని విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో జరిగింది. క్రీడల వల్ల బృందస్ఫూర్తి, పాజిటివ్ దృక్పథం, నాయకత్వ లక్షణాలు పెరుగుతాయని ఆయన అన్నారు. తర్వాత విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ క్రీడల పోటీల్లో ఓవరాల్ ఛాంపియన్షిప్ ను బాలుర మరియు బాలికల విభాగంలో వ్యవసాయ కళాశాల రాజేంద్రనగర్ కైవసం చేసుకోగా, అథ్లెటిక్స్ ఇండివిడ్యుయల్ ఛాంపియన్షిప్ బాలుర మరియు బాలికల విభాగంలో అశ్వరావుపేటకు చెందిన కె. అనిల్ కుమార్ మరియు ఎం. రచన కైవసం చేసుకున్నారు. వ్యవసాయ కళాశాల రాజేంద్రనగర్ లో గత నాలుగు రోజులుగా జరుగుతున్న విద్యార్థుల అంతర్ కళాశాల క్రీడలు మరియు ఆటల పోటీలు నేటితో ముగిశాయి. ఈ క్రీడలలో 11 కళాశాలలకు చెందిన 415 మంది విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ ముగింపు కార్యక్రమంలో రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ సి. నరేంద్ర రెడ్డి స్వాగతోపన్యాసం చేశారు. తదనంతరం యూనివర్సిటీ అబ్జర్వర్ మరియు హెడ్, ఫిజికల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ డాక్టర్ జె. సురేష్ ఈ కార్యక్రమానికి సంబంధించిన సంక్షిప్త నివేదికను తెలియజేశారు. కార్యక్రమంలో డీన్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్, డీన్ ఆఫ్ అగ్రికల్చర్, అగ్రికల్చర్ ఇంజనీరింగ్ డాక్టర్ జె. సత్యనారాయణ, డీన్ ఆఫ్ కమ్యూనిటీస్ సైన్స్ డాక్టర్ వి. విజయలక్ష్మి, బోధన మరియు బోధ నేతర సిబ్బంది పాల్గొన్నారు. ఆఫీసర్ ఇంచార్జ్ స్టూడెంట్ అఫైర్స్, వ్యవసాయ కళాశాల రాజేంద్రనగర్ డాక్టర్ పి. ప్రశాంత్ ఈ కార్యక్రమంలో పాల్గొన్న అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.

## అయ్యప్పమాలధారణ భక్తులకు అన్నప్రసాద వితరణ



నందిగామ, మేజర్న్యూస్ (నవంబర్ 22): నందిగామ మండల కేంద్రం సమీపంలోని అయ్యప్పదేవాలయంలో శుక్రవారం విద్యుత్శాఖ సబ్ డివిజనల్ ఇంజనీర్ రవికుమార్ మాల ధారణ భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మేరకు నందిగామ ట్రాన్స్కో ఏఇ శ్రీధర్తో కలిసి ఆయన అయ్యప్పదేవాలయాన్ని సందర్శించి మాలధారణ భక్తులతో కలిసి స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్వతహాగా అయ్యప్పమాలధారణ భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయ్యప్ప అనుగ్రహం చేకూరి ప్రజలంతా సుఖసంతోషాలతో విరాజిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు జిల్లెల్ల బాల్రెడ్డి, సభ్యులు, మాలధారణ భక్తులు దేపల్లె కుమార్ గౌడ్, బి జంగయ్యగౌడ్, శ్రీకాంత్ గౌడ్, నవాబ్పేట్ రాజశేఖర్గౌడ్, చింపోటి కృష్ణగౌడ్, కావలి ప్రభాకర్ యాదవ్ పాల్గొన్నారు.

## నూతనంగా ఎన్నికైనా మార్కెట్ కమిటీ చైర్మన్కు సన్మానం



కందుకూరు, మేజర్న్యూస్ ( నవంబర్ 22): మహేశ్వరం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్గా ప్రకటించిన సబావత్ కృష్ణ నాయక్కు కాంగ్రెస్ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు సయ్యద్ అజీజ్ ఆధ్వర్యంలో కృష్ణ నాయక్ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మండల ప్రధానకార్యదర్శి వరికుప్పల బాబు, సీనియర్ నాయకులు కత్తుల వెంకటేష్, సబావత్ రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఆమనగల్లు వ్యవసాయ మార్కెట్కమిటి చైర్మన్గా యాట గీత

★వైస్చైర్మన్గా భాస్కర్రెడ్డితో పాటు మరో 16మంది డైరెక్టర్లు
★ఉత్తర్వులు వెలువరించిన తెలంగాణ ప్రభుత్వ మార్కెటింగ్శాఖ కార్యదర్శి



ఏఎంసి చైర్మన్గా నియమితురాలైన యాట గీత



కృతజ్ఞతలు తెలుపుతున్న యాట గీత నర్సింహ్మముదిరాజ్

కడ్తాల్, మేజర్న్యూస్ (నవంబర్ 22): ఆమనగల్లు, కడ్తాల్, మాడ్గుల, తలకొండపల్లి మండలాల రైతులకు సేవలందే ఆమనగల్లు వ్యవసాయ మార్కెట్కమిటికి ఎట్టకేళకు నూతన పాలకవర్గం ఖరారైంది. ఏఎంసి చైర్మన్గా కడ్తాల్ మండలం మక్తమాధారానికి చెందిన యాట గీత , వైస్ చైర్మన్గా కడ్తాల్ మండల కేంద్రానికి చెందిన గూడూరు భాస్కర్రెడ్డితో పాటు మరో 16మందిని పాలకవర్గ సభ్యులుగా నియమిస్తూ శుక్రవారం సంబంధితశాఖ అధికారులు ఉత్తర్వులు వెలువరించారు. ఈ సందర్భంగా మార్కెట్కమిటి చైర్మన్గా నియమితురాలైన యాట గీత మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, కాంగ్రెస్ పెద్దలకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు చెప్పారు.

## ఆత్మహత్యాయత్నానికి ఒడిగట్టిన యువకుడి ప్రాణాలు కాపాడిన పోలీసులు



ఆమనగల్లు, మేజర్న్యూస్ (నవంబర్ 22):హైదరాబాదు చంపాపేట్కు చెందిన నర్సింహ్మాగౌడ్ అనే యువకుడు కుటుంబ కలహాలతో మనస్థాపానికి గురై తాను ఆత్మహత్య చేసుకుంటున్నట్లు వీడియో తీసి కుటుంబీకులకు వాట్సాప్ చేయగా కుటుంబ సభ్యులు వెంటనే అట్టి వీడియోను పోలీసు ఉన్నతాధికారులకు చేరవేయడంతో సదరు యువకుడి లోకేషన్ను ట్రేస్ చేసిన పోలీసులు ఆమనగల్లు పోలీస్ స్టేషన్ పరిసరాల్లో ఉన్నట్లు కనుగొనడం జరిగిందని ఆమనగల్లు ఎస్.ఐ వెంకటేష్ తెలిపారు. ఈ మేరకు లోకేషన్ ఆదారంగా విఠాయిపల్లి పరిసరాల్లో నర్సింహ్మాగౌడ్ ఉన్న ప్రదేశాన్ని కనుక్కొని అతడికి కౌన్సిలింగ్ నిర్వహించి మనోధైర్యం కల్పించినట్లు ఎస్.ఐ వివరించారు. అనంతరం నర్సింహ్మాగౌడ్ కుటుంబ సభ్యులకు సమాచారమందించి ఆమనగల్లుకు పిలిపించి అతనిని వారికి అప్పగించడం జరిగినట్లు ఎస్.ఐ వెంకటేష్ తెలిపారు.

### నార్సింగి మున్సిపాలిటీలో

## ముడుపుల మత్తులో అధికారులు..!



**మొదటిపేజీ తరువాయి...** ఇటీవల సిద్దికీ నగర్ లో జరిగిన ఘటన, మణికొండలో జరిగిన అగ్ని ప్రమాదాలను గుర్తు చేసుకుంటూ స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. అయితే నిర్మాణాలను చేపట్టే వారిని విడిచి పెట్టి కేవలం సామాన్యులను టార్గెట్ చేయడం అధికారులకు పరిపాటిగా మారిపోయింది. ఇలాంటి బహుళ అంతస్థుల నిర్మాణాలనుగుర్తించి చర్యలు తీసుకోకుండా చోద్యం చూస్తున్నారని ప్రజలు మండిపడుతున్నారు. మరికొందరు ఇంకో అడుగు ముందుకే సి అధికారులు ముడుపులకు లొంగిపోయారంటూ ఆరోపణలు చేస్తుండటం గమనార్హం. మొత్తం మీద లంచాలకు అలవాటు పడి నిబంధనలకు నీళ్లు వదిలేస్తున్నారని ప్రజలు ఆగ్రహావేశాలను వ్యక్తంచేస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యానికి ప్రజలు నష్టపోతున్నారని మేధావులు అంటున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి అక్రమంగా నిర్మిస్తున్న నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

ఫిర్యాదులు చేసినా పట్టించుకోకపోవడంలో అంతర్యమేంటి....?

నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని వట్టినాగులపల్లి వివేకానంద నగర్ వీకర్ సెక్షన్ కాలనీ 60 గజాల స్థలాల్లో అక్రమంగా నిర్మాణాలు జరుగుతున్నా పట్టించుకోవడంలో అధికారులు పూర్తిగా వైఫల్యం చెందుతున్నారనే ఆరోపణలు భారీగా వినిపిస్తున్నాయి. ఎన్ని ఫిర్యాదులు చేసినా, ఎన్ని వార్తా కథనాలు రాసిన తమకు నచ్చినట్లుగా వ్యవహరిస్తామనేలా అధికారులు, ప్రజా ప్రతినిధుల తీరు ఉందని ప్రజలు వెల్లడిస్తున్నారు. నిబందనలను పాటించి నిర్మించాల్సిన కనీస అవగాహనను అధికారులు కలిగి ఉండకపోవడం ఏంటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. కేవలం అక్రమ నిర్మాణదారులు ఇచ్చే చిల్లర కోసం అధికారులు వారికి దాసోహమై పని చేస్తున్నారంటూ ప్రజలు విమర్శలు గుప్పిస్తున్నారు. అధికారుల తీరు ఇలాగే ఉంటే ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేస్తామంటూ స్థానికంగా పెద్ద ఎత్తున చర్చ కొనసాగడం గమనార్హం.

ప్రమాదాలు జరిగితేనే స్పందిస్తారా..?

స్థానికంగా అక్రమార్కులు చేపడుతున్న నిర్మాణాలు ఏదైనా ప్రమాదాన్ని కలిగిస్తే అప్పుడు నిద్రలో ఉన్న అధికారులు మేల్కొని కంటి తుడుపు చర్యలకు పూనుకుంటారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అక్రమ నిర్మాణాలు చేపడుతున్న వారిని ముందుగానే గుర్తించి చర్యలు తీసుకుంటే ఇలాంటి ప్రమాదాలను అరికట్టడం సులువని అధికారులకు తెలుసు. కానీ ముడుపుల మాయలో పడిన అధికారులు ఇవేమి తమకు పట్టనట్లుగా వ్యవహరించడం అందరినీ ఆశ్చర్యానికి గురి చేస్తుంది. అధికారులు ముడుపుల మాయను వీడి సక్రమంగా పని చేస్తారని ప్రజలు ఆశిస్తున్నారు.

## మురుగు సమస్యకు శాశ్వత పరిష్కారం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (నవంబర్ 22):జల్ పల్లి మున్సిపాలిటీలో మురుగు సమస్యకు అధికారులు శాశ్వత పరిష్కారం చూపాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు నవీన్ గౌడ్ అన్నారు. జల్ పల్లిలో గ్రామంలో మ్యాన్ హోల్ క్లీనింగ్ పనులను శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా నవీన్ గౌడ్ మాట్లాడుతూ జల్ పల్లి హనుమాన్ దేవాలయం సమీపంలో గత వారం రోజులుగా పొంగుతున్న డ్రైనేజీ రహదారులపై పారడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారన్నారు. సమస్యను కమిషనర్ వెంకట్రామ్ దృష్టికి తీసుకెళ్లడంతో గల్వర్ మిషన్ ని పంపించారన్నారు. మ్యాన్ హోల్ ను క్లీన్ చేయించడం జరిగిందన్నారు. మున్సిపాలిటీ పరిధిలో మురుగు సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం పాత అంతర్గత డ్రైనేజీ పైపులు తీసివేసి నూతనంగా డ్రైనేజీ అభివృద్ధి పనులను చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ కుమార్ పాల్గొన్నారు.

## ఈనెల 23,24 తేదీలో ఓటరు జాబితాపై స్పెషల్ డ్రైవ్

చేవెళ్ల, మేజర్న్యూస్ (నవంబర్ 22)ఃఓటరు జాబితా తప్పొప్పుల సవరణలపై చేవెళ్ల మండలంలో ఈనెల 23,24 తేదీల్లో స్పెషల్ డ్రైవ్ ఉంటుందని ఆర్డీవో చంద్రకళ, తహసీల్దార్ కృష్ణయ్య శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రతి గ్రామంలోని ప్రతి పోలింగ్ బూత్ దగ్గర బూత్ లెవల్ అధికారులు అందుబాటులో ఉంటారని, జనవరి 1, 2025 నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడు ఓటు ఫారం 06 ద్వారా నమోదు చేసుకోవాలని తెలిపారు. ఫారం 07 ద్వారా ఓట్ల తొలగింపు, ఫారం 08తో ఓటరు జాబితాల్లో ఎటువంటి సవరణలు ఉన్న, ఒక ప్రాంతం నుండి వేరొక్క చోటకు మార్చుకోవాలన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# వరి ధాన్యం కొనుగోలు అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించిన సబ్ కలెక్టర్ అదనపు కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు



రికార్డులను తనిఖీ చేస్తున్న సబ్‌కలెక్టర్..

యాలాల మేజర్ న్యూస్ (నవంబర్ 22)ః మండలం పరిధిలోని అక్కంపల్లి, గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు అంగన్వాడి కేంద్రాన్ని తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారుతాండూరు సబ్ కలెక్టర్ కార్యాలయంలో అక్కంపల్లి రైతులు ఫిర్యాదు చేయడంతో వరి కొనుగోలు కేంద్రంలో పరిశీలించారు, అక్కంపల్లి, చేన్నారం అంగన్వాడి విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం,నాణ్యమైన గుడ్లు, చిరుధాన్యాలు గర్భిణీలకు అందుతున్నయా లేదని పరిశీలించారు, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో తనిఖీ చేశారు భవనంలో పిల్లల అభ్యాసన సామర్థ్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలందరికీ రెండు జతల యూనిఫామ్ బట్టలను వెంటనే అందజేయాలని సూచించారు. అంగన్వాడి కేంద్రాలను తప్పనిసరిగా ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఖచ్చితంగా నిర్వహించాలని సూచించారు. అంగన్వాడి భవనాన్ని ఎంపిక చేసి ఆ భవనానికి కలరింగ్‌తో పాటు ఆకర్షణీయమైన పెయింటింగ్ పనులు చేపట్టి అందంగా తీర్చిదిద్దానన్నారు. 3 సంవత్సరాలలోపు పిల్లలందరికీ బాలామృతంతో పాటు మంచి పౌష్టికాహారం అందజేసి వారి ఎదుగుదలకు ఎప్పటికప్పుడు గమనిస్తుండాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రంలో ఫ్యాన్లు విద్యుత్ దీపాలతో పాటు దోమలు రాకుండా కిటికీలకు దోమతెరలు (జాలిలు) అమర్చాలన్నారు. సెంటర్‌లో త్రాగు నీటితో పాటు మరుగుదొడ్డి నిర్మించేందుకు సంబంధిత అధికారులను ఆదేశించారు అనంతరం దేవనూర్ గ్రామంలో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలించిన వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు, ఈ కార్యక్రమంలో యాలాల్ ఎమ్మార్వో అంజయ్య, డిప్యూటీ ఎమ్మార్వో, నరేష్ గౌడ్, ఆర్ఐ వేణు, ఆర్ఐ సాయి చరణ్ రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# లగచర్లలో హింసకు గురైన బాధిత రైతులకు న్యాయం చేయాలి

- రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాద్ రావు
- దిశ అడ్వైజర్ కమిటీ మెంబర్ డాక్టర్ జానకి రామ్ చౌహన్



సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి నాయకులు

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (నవంబర్ 22)ః లగచర్లలో హింసకు గురైన బాధిత రైతులకు న్యాయం చేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాద్ రావు, దిశ అడ్వైజర్ కమిటీ మెంబర్ డాక్టర్ జానకి రామ్ చౌహన్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ప్రాంతీయ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ...లగచర్ల ఘటన పై రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ కు పూర్తి నివేదిక అందజేయాలని.. పోలీస్ హింసకు గురైన బాధితులకు న్యాయం చేయాలని లగచర్ల ఘటనలో అమాయక గిరిజన రైతులను వేధింపులు ఆపాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీలను కోరడం జరుగుతుందన్నారు. గిరిజన రైతుల సాగు భూములను స్వాధీనం చేసుకుంటే వారు ఏం చేసి బతుకుతారనీ ప్రశ్నించారు. ఫార్మా కంపెనీలకు పడావు భూముల లో ఏర్పాటు చేయవచ్చు కదా అన్నారు. పోలీసుల చిత్రహింసలకు గురైన బాధితులకు వైద్య శిబిరం ఏర్పాటు చెసి వైద్య సౌకర్యం కల్పించాలని. అమాయక రైతులను వేధించవద్దని అక్రమంగా అరెస్టు చేసిన వారిని వెంబడే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ తమ స్వార్థ రాజకీయ ప్రయోజనాల కొరకు అమాయక గిరిజన తండావాసులను జైల్లో వేయడంతో ఇంట్లో ఉన్న వృద్ధ దంపతులు వారి కుటుంబ సభ్యులు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఇకనైనా కలెక్టర్, ఎస్పీ గారు తక్షణమే స్పందించి అమాయక గిరిజనులను విడు దల చేయాలని లేని పక్షంలో భారతీయ జనతా పార్టీ పక్షాన పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టెలికం అడ్వైజరీ మెంబర్ గణపురం వెంకటయ్య గౌడ్, మహిళా మోర్చ జిల్లా ఉపాధ్యక్షురాలు మాజీ సర్పంచ్ సౌమ్య వెంకటరామిరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు గాదె మహిపాల్ ముదిరాజ్, మండల పార్టీ అధ్యక్షులు జెమిని సూర్యకాంత్, సీనియర్ నాయకులు సిహెచ్ చంద్రలింగం, సురేందర్ గౌడ్, బోయిని భీమయ్య, మండల ప్రధాన కార్యదర్శి గుడాల వెంకటేష్, గిరిజన మోర్చా మండల అధ్యక్షులు మహేష్ నాయక్ , ఒబీసీ మోర్చ మండల అధ్యక్షులు చలివేంద్రం మహేష్, మండల కార్యదర్శి కొండ ఆంజనేయులు, మండల ఉపాధ్యక్షులు పెరమళ్ళ వెంకటేష్, బాయికాడి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# అన్నోజిగూడ మిర్కాన్ కుంటను పరిశీలించిన హైడ్రా అధికారులు



హైడ్రా అధికారులకు సంబంధిత పత్రాలు చూపిస్తున్న కౌన్సిలర్ బాలగోని వెంకటేష్ గౌడ్.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(నవంబర్ 22) : పోచారం మున్సిపాలిటీ పరిధి అన్నోజిగూడ మిర్కాన్ కుంటను శుక్రవారం హైడ్రా అధికారులు పరిశీలించారు. అన్నోజిగూడ మిర్కాన్ కుంటలో బతుకమ్మ ఘట్ నిర్మాణం పేరుతో మట్టి పోసి పూడ్చివేశారని కౌన్సిలర్ బాలగోని వెంకటేష్ గౌడ్ ఆగస్టు మాసంలో చేసిన పిర్యాదు మేరకు హైడ్రా అధికారులు మిర్కాన్ కుంటను పరిశీలించి, బాలగోని వెంకటేష్ గౌడ్ నుండి కుంట విస్తీర్ణం, తదితర వివరాలను తెలుసుకున్నారు. హైడ్రా అధికారులు పూర్తి విచారణ జరిపి చర్యలు తీసుకోనున్నారని వెంకటేష్ గౌడ్ పేర్కొన్నారు.

## గ్రూప్-2 మైనారిటీ అభ్యర్థులకు ఫ్రీ మాక్ టెస్టులు దరఖాస్తుల ఆహ్వానం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్ 22): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ముస్లిములు, క్రైస్తవులు, సిక్కులు, జైనులు, బౌద్ధులు, పారసీయుల యువతకు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించనున్న గ్రూప్-2 సర్వీసెస్ పరీక్షలకు సిద్ధం కావడానికి ఫ్రీ ఫుల్ లెంగ్త్ మాక్ టెస్టులు నిర్వహించనుంది. ఈ టెస్టులకు నవంబర్ 29లోపు దరఖాస్తు సమర్పించాలని జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి కె. వీణ తెలిపారు. మాక్ టెస్టులు డిసెంబర్ 2, 3, 9, 10 తేదీల్లో ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం 4:30 గంటల వరకు నిర్వహించబడతాయి. దరఖాస్తులను తెలంగాణ రాష్ట్ర మైనారిటీ స్టడీ సర్కిల్ అండ్ కెరీర్ కౌన్సెలింగ్ సెంటర్, 3వ అంతస్తు, జామియా నిజామియా కాంప్లెక్స్, గన్ ఫౌండ్రీ, అబిడ్స్, హైదరాబాద్ లేదా జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి కార్యాలయం, 2వ ఫ్లోర్, కలెక్టరేట్ కాంప్లెక్స్, అంతాయిపల్లి, శామీర్పేట, మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా కు పంపవచ్చు. అదనపు సమాచారం కోసం 9492037940, 9000168256 నంబర్లకు సంప్రదించవచ్చు. ఈ అవకాశాన్ని గ్రూప్-2 పరీక్షలకు దరఖాస్తు చేసిన మైనారిటీ అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని మైనారిటీ సంక్షేమ అధికారి కె. వీణ సూచించారు.

# నూతన డీఎస్పీని కలిసిన దోమ మండల కాంగ్రెస్ నాయకులు



దోమ, మేజర్‌న్యూస్ (నవంబర్ 22)ః నూతనంగా పరిగి డిఎస్పిగా పదోన్నతి పోందిన శ్రీనివాస్ ను శుక్రవారం దోమ మండల దోమ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ ఆగిరాల యాదవరెడ్డి, దోమ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శాంత్ కుమార్, రాకొండ అంతిరెడ్డి, దోమ మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు యాదయ్య,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన కళాయాత్ర

## తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు పాటలతో ప్రచారం



ప్రజా పాలన కళా యాత్రలో ప్రచారం..

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్ 22)ః తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న "ప్రజాపాలన-ప్రజా విజయోత్సవాలు-2024" లో భాగంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా 'తెలంగాణ సాంస్కృతిక సారథి' కళాకారుల రెండు బృందాలు శుక్రవారం "ప్రజా పాలన కళాయాత్ర" నిర్వహించారు. ఈ సందర్భంగా బాచుపల్లి మున్సిపల్ పరిధిలోని నిజాంపేట, ప్రగతి నగర్ పరిసర ప్రాంతాలు మరియు శామీర్పేట్ మండల తూముకుంట మున్సిపాలిటీ పరిధిలో తూముకుంట, మందాయిపల్లి, దేవరంజల్ గ్రామాలలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై పాటల ద్వారా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పవన్, సుమన్ తదితరులు పాల్గొన్నారు. ప్రజల నుండి మంచి స్పందన లభించ డంతో కార్యక్రమం విజయవంతమై ప్రభుత్వం అందిస్తున్న పథకాలపై మరింత అవగాహన పెంచడంలో ఈ కళాయాత్ర ముఖ్య పాత్ర పోషించింది.

# కీసర ఆర్డీఓను మర్యాద పూర్వకంగా కలిసిన నల్ల వెంకట్ రెడ్డి



కీసర, మేజర్ న్యూస్ (నవంబర్ 22): కీసర ఆర్డీవోగా భాద్యతలు చేపట్టిన సైదులును బిజెవైఎం జిల్లా ఉపాధ్యక్షులు నల్ల వెంకట్ రెడ్డి,ఆర్డీవో కార్యాల యంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా నల్ల వెంకటరెడ్డి ఆర్డీవో సైదులుకు శాలువా కప్పి,పుష్ప గుచ్చాన్ని అందజేశారు. కార్యక్రమంలో అన్నోజిగూడెం మల్లా రెడ్డి పాల్గొన్నారు.

# నేడే బషీరాబాద్ మండల కేంద్రానికి ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి రాక



తహసిల్దార్ వెంకటేష్.

బషిరాబాద్, మేజర్‌న్యూస్ (నవంబర్ 22)ః బషీరాబాద్ మండల కేంద్రంలో శనివారం రోజు షాదీ ముబారక్ కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీకి ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మండల కేంద్రానికి కి వస్తున్నారని మండల కేంద్రంలోని రైతు వేదికలో చెక్కుల పంపిణీ కార్యక్రమం ఉంటుందని తహసిల్దార్ వెంకటేష్ తెలిపారు. మండలంలోని నాయకులు సంబంధిత శాఖ అధికారులు అందరూ హాజరు కావాలని కోరారు.

# ఔషధాలే.. ఆహారం

## విపరీతంగా మాత్రలు మింగుతున్న ప్రజలు

- దెబ్బతింటున్న ఆరోగ్యం
- బీపీ, మధుమేహం, గుండె, శ్వాస సంబంధిత వ్యాధిగ్రస్తులే అధికం



ఆరుట్ల పీహెచ్‌సీలో బీపీ చెక్ చేస్తున్న వైద్య సిబ్బంది

మంచాల, మేజర్ న్యూస్ (నవంబర్ 22) : ఒకప్పుడు తీవ్రమైన జబ్బులు వస్తేనే మందుగోలీల వాడకం ఉండేది. నేటి ఉరుకులు పరుగుల జీవితంలో మనిషి తన ఆరోగ్యాన్ని గాలికి వదిలివేస్తున్నారు. ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఆహారాన్ని ఔషదంగా తీసుకునే స్థాయి నుంచి ఔషధాలే ఆహారంగా తీసుకునేలా తయారయ్యారు. లేచినప్పటి నుండి నిద్ర పోయేవరకు బీపీ, మధుమేహం, గుండె, శ్వాస సంబంధిత వ్యాధులు మనిషిని ఉక్కిరి బిక్కిరి చేస్తున్నాయి. ఒకప్పుడు షుగర్ వ్యాధి అనేది యాభై ఏళ్ల పైబడిన వాళ్లకు మాత్రమే వచ్చే అవకాశాలు ఉండేవి. కాని నేడు అప్పుడే పుట్టిన పిల్లల్లో సైతం డయాబెటిస్ వ్యాధి బారిన పడుతుండటం ఆందోళన కలిగించే అంశం. జీవన శైలిలో మార్పులు, మనిషి జీవితాన్నినాశనం చేస్తున్నాయి. ఆహార నియమాలు పాటించకపోవడం, చెడు అలవాట్లకు బానిసకావడంతో వ్యాధులు కబలిస్తున్నాయి. ఆరోగ్య సూత్రల మీద అవగాహన లేమి కారణంగా విచ్చల విడిగా మాత్రలు మింగేస్తున్నారు. ప్రజలు ఉదయం భోజనం కంటే ముందే మందులు తీసుకోవాల్సి వస్తుంది. ఈ రకమైన మందులు వాడే వారి సంఖ్య రోజు రోజుకు పెరుగుతుంది.
మండల కేంద్రంతో పాటు ఆరుట్లలో ఒక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, 7 సబ్ సెంటర్లు కొనసాగుతున్నాయి. రోజుకు 50 నుండి 100 మందికి పైగా ఓపీకి వస్తుంటారు. ప్రైవేట్ ఆస్పత్రులకు బీపీ, షుగర్ తదితర దీర్ఘకాలిక వ్యాధుల చికిత్సలకు ఓపీకి తరలివెళ్తుంటారు. ఇందులో బీపీ, మధుమేహం, అస్తమ తదితర రోగాల వారే అధికంగా ఉంటారు. బీపీ 990 మంది, షుగర్ 1104 మంది గోలీలు వాడుతున్నట్లు తెలిసింది. సుమారు 150 మందికి పైగా చికిత్సల నిమిత్తం ప్రైవేట్ ఆస్పత్రులకు తరలివెళ్తున్నట్లు సమాచారం.

### ఆరోగ్య సూత్రాలు పాటించాలి



అందరికి ఆరోగ్య సూత్రాలు తెలుసు. కానీ పాటించే వారు కనీసం రెండు శాతం మంది కూడా లేరు. చిన్న చిన్న అజాగ్రత్తలతో ఎంతో మంది అనారోగ్యాల పాలవుతున్నారు. ఆరోగ్య నియమాలు పాటించక పోవడంతో జబ్బులను కొని తెచ్చు కోవాల్సిన దుస్థితి వస్తోంది. కచ్చితంగా ఆరోగ్య సూత్రాలు పాటించాలి. బయటి ఫుడ్‌కు అలవాటు పడకూడదు. డాక్టర్ సలహాలు, సూచనలు లేకుండా మాత్రలు మింగకూడదు.

– ప్రీతి ప్రియాంక, డాక్టర్, ఆరుట్ల పీహెచ్‌సీ

## నిబంధనలు పాటించని కొల్కులపల్లి వెంచర్ తొలగింపు

★ గ్రామపంచాయతికి లేఅవుట్ ఫీజు మినహా 10శాతం భూ రిజిస్ట్రేషన్, 15శాతం మోర్టిగేజ్ చేయని వెంచర్ నిర్వాహకులు
★ సూర్యతో పాటు వివిధ దినపత్రికల్లో వెలువడిన కథనాలకు నిర్వాహకులకు నోటీసులిచ్చిన కార్యదర్శి
★ అయినప్పటికి స్పందించకపోవడంతో ఎంపిఓ వేజన్న, కార్యదర్శి నవీన్‌ల ఆధ్వర్యంలో వెంచర్ బోర్డు, హద్దురాళ్ళ తొలగింపు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (నవంబర్ 22): మాడ్గుల మండలం కొల్కులపల్లి శివారు సర్వే నెంబర్లు 42,43, 44లలో హైద్రాబాద్ – నాగార్జునసాగర్ జాతీయ రహదారి పక్కన 9ఎకరాల 83సెంట్ల భూమిలో వెంచర్ ఏర్పాటుకు బొమ్మన తులసిదాస్‌రెడ్డి అండ్ ఇతరులు ఇ-పంచాయతి ద్వారా దరకాస్తు చేసుకోగా వారికి 2023 మే 6న రంగారెడ్డి జిల్లా డిటిసిపి ఎల్.పి నంబర్ కేటాయించబడింది. కాగా కేవలం ఎల్.పి. నంబర్ పొందిన సదరు వెంచర్ నిర్వాహకులు గ్రామపంచాయతికి చెల్లించాల్సిన లేఅవుట్ ఫీజు చెల్లించకుండ, 15శాతం భూమిని మోర్టిగేజ్, 10శాతం భూమిని జి.పి పేరిట రిజిస్ట్రర్ చేయకుండానే ఏకంగా హద్దురాళ్ళు, భారీ హోర్డింగ్‌లను ఏర్పాటుచేసి రంగురంగుల బ్రోచర్లతో యదేచ్ఛగా కొనుగోలుదారులకు ప్లాట్ల విక్రయాలు జరుపుతున్నట్లు గతంలో సూర్య దినపత్రిక వెలుగులోకి తెచ్చింది. దీంతో స్పందించిన మండల పంచాయతి అధికారి వేజన్న, కొల్కులపల్లి గ్రామ కార్యదర్శి నవీన్‌లు సదరు వెంచర్ నిర్వాహకులకు నోటీసులివ్వడంతో ఈ యేడాది ఆగస్టు 27న 5లోల 95వేల 10 రూపాయలు లేఅవుట్ ఫీజుగా గ్రామపంచాయతికి చెల్లించడం జరిగిందని అప్పట్లో గ్రామకార్యదర్శి వివరించారు. కాగా జి.పి పేరిట చేయాల్సిన 10శాతం భూమి రిజిస్ట్రేషన్, 15శాతం భూమి మోర్టిగేజ్ చేయకపోవడంతో ఈనెల 2న గ్రామ కార్యదర్శి నవీన్ వెంచర్ నిర్వాహకులకు మరోమారు నోటీసులు జారీ చేశారు. అయినప్పటికి సదరు నిర్వాహకుల నుండి ఎలాంటి స్పందన రాకపోవడంతో శుక్రవారం ఎంపిఓ వేజన్న, కార్యదర్శి నవీన్‌లు పంచాయతి సిబ్బందితో కలిసి వెంచర్ హోర్డింగ్‌తో పాటు వెంచర్‌లో ఏర్పాటుచేసిన హద్దురాళ్ళు, డ్రైనేజీ నిర్మించేందుకు నిల్వ వుంచిన పైపులను పంచాయతి కార్యాలయానికి తరలించారు. ఏది ఏమైనా నిబంధనలు పాటించని వెంచర్ నిర్వాహకులపై మండల పంచాయతి అధికారి, గ్రామ కార్యదర్శి చర్యలు చేపట్టడం పట్ల స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



## శరణుఘోషతో మార్మోగిన రామన్నగూడ



**మొదటిపేజీ తరువాయి...** ఎం.ఎం కృష్ణన్ గురుస్వామి కరములచే దయాకర్ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి మహాపడి పూజా కార్యక్రమం కన్నుల పండువగా జరిపారు. గణపతి పూజ, అయ్యప్ప స్వామికి పంచామృతాభిషేకాలు, ప్రత్యేక పూజలు, స్వామివారి పల్లకి సేవ నిర్వహించారు. ఈ పడిపూజ కార్యక్రమానికి మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్యలు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... ప్రతి ఒక్కరు దైవచింతన అలవర్చుకోవాలని, భక్తిమార్గాల్లో నడుచుకుంటే మనసు ప్రశాంతంగా ఉంటుందన్నారు. భగవంతుని స్మరించుకోవాలని సూచించారు. పూజ అనంతరం గురుస్వాముల సమక్షంలో పెద్దోళ్ల దయాకర్ పడిని కాల్చి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. నర్సింగ్‌రావు భజన బృందంచే భక్తి గీతాలు అలపించారు. ఈకార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మహిళలు, గ్రామస్థులు, స్వాములు, భక్తులు తదితరులు ఉన్నారు.

## ఓటర్ నమోదు,అభ్యంతరాలను జాబితాను పరిశీలించిన డిప్యూటీ కలెక్టర్



కందుకూరు, మేజర్‌న్యూస్ ( నవంబర్ 22): ఎన్నికల సంఘం స్పెషల్ సమ్మరీ రివిజన్ ( ఎస్ఎస్ఆర్)-2025 ప్రణాళికలో భాగంగా జాబితాలను ప్రతి పోలింగ్ కేంద్రంలో అందుబాటులో ఉంచారు. 2025 జనవరి నాటికి 18 సంవత్సరాలు నిండిన వ్యక్తులను ఓటర్ నమోదుకు బీఎల్‌వో ద్వారా స్పెషల్ క్యాంపులతో అవకాశం కల్పిస్తున్నారు. రాష్ట్ర ఎన్నికల అధికారి ఆదేశానుసారం శుక్ర వారం కందుకూరు రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో మహేశ్వరం నియోజకవర్గాన్ని కందుకూరు రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో డిప్యూటి కలెక్టర్ పద్మావతి,తహసీల్దార్ ఇతేషం అలీతో కలిసి ఎస్ఎస్ఆర్-2025 సంబంధించి ఆర్డీవో అనంత్‌రెడ్డి, కందుకూరు, మహేశ్వరం, సరూర్‌నగర్, బాలాపూర్ మండలాల తాహసీల్దార్‌లతో సమావేశం నిర్వహించారు. ఆయా మండలాలలో జరుగుతున్న ఓటర్ నమోదు,అభ్యంతరాలను జాబితాలను పరిశీలించారు.

## తేమ శాతం గుర్తించి మద్దతు ధర కల్పించాలి

### –జిల్లా వ్యవసాయాధికారి నరసింహారావు



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (నవంబర్ 22): చేవెళ్ల మండల పరిధిలోని దామరిగిద్ద గ్రామ శివారులోని సీసీఐ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని జిల్లా వ్యవసాయాధికారి నరసింహారావు శుక్రవారం వ్యవసాయ అసిస్టెంట్ డైరెక్టర్ సురేష్‌బాబు, మండల వ్యవసాయాధికారి శంకర్‌లాల్‌తో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా జిల్లా వ్యవసాయాధికారి మాట్లాడుతూ....రైతులు కష్టపడి పండించిన పత్తి పంటలకు మద్దతు ధర కల్పించాలనే ఉద్దేశ్యంతో పత్తి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా పత్తిని కొనుగోలు చేయాలని సూచించారు. తేమ శాతం గుర్తించి మద్దతు ధర కల్పించాలన్నారు. ఈకార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మెన్ గడ్డమీది పెంటయ్యగౌడ్, వైస్ చైర్మెన్ బ్యాగరి రాములు, కార్యదర్శి మహేందర్, ఏఈలు రమ్య, స్వాతిప్రియా, బాలకృష్ణ, మార్కెట్ కమిటీ సిబ్బంది వీరాచారి, సీసీఐ రాజీవ్ తదితరులు ఉన్నారు.

## బీజేఎంసీలో సర్వే డేటా ఎంట్రీకి ప్రత్యేక చర్యలు

### – కమిషనర్ శరత్‌చంద్ర



గండిపేట్, మేజర్‌న్యూస్ (నవ ంబర్ 22) : సమగ్ర ఇంటింటి సర్వే డేటా ఎంట్రీ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించే ందుకు చర్యలు తీసుకుంటున్నామని కార్పోరేషన్ కమిషనర్ శరత్ చంద్ర వెల్లడించారు. కార్పోరేషన్ పరిధిలోని 22 వ డివిజన్లలో నుంచి స్వీకరించి సర్వే ఫారంలను ఆన్‌లైన్‌లో నమోదు చేయడానికి విద్య జ్యోతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలలో ఆపరేటర్లకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. డేటా ఎంట్రీ ప్రక్రియను ఎంతో పకడ్బందీగా నిర్వహిస్తున్నామన్నారు. ప్రధానంగా 84 కంప్యూటర్లు, 168 మంది డేటా ఎంట్రీ ఆపరేటర్లు పాల్గొంటున్నట్లు తెలిపారు. డేటా ఎంట్రీ ప్రక్రియను జాగ్రత్తలు పాటిస్తూ నిర్వహిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ పి.రాజేందర్‌రెడ్డి, టీవోటీ పాల్గొన్నారు.

# చీడపీడల నియంత్రణకు సులభమైన మార్గం

● ఎన్పీఎస్ఎస్ మొబైల్ అప్లికేషన్ శిక్షణ



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్ 22)ః రైతులకు చీడపీడల సమస్యల పరిష్కారానికి సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించేందుకు మధ్యవర్తిత్వ చీడపీడల నిర్వహణ కేంద్రం (సిఐపీఎంసి), హైదరాబాద్ ఆధ్వర్యంలో నేషనల్ పెస్ట్ సర్వైలెన్స్ సిస్టమ్ (ఎన్పీఎస్ఎస్) మొబైల్ అప్లికేషన్ పై, జిల్లా కలెక్టరేట్ లోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ అప్లికేషన్ ప్రధాన ప్రయోజనాలు చీడపీడలను సులభంగా గుర్తించి తక్షణ నివారణ చర్యలు చేపట్టడం, పెస్టిసైడ్లపై ఖర్చులను తగ్గించడం, పంటలను చీడపీడల నుంచి సమయానికి రక్షించడం, రైతులకు తక్షణ సలహాలు, నివారణ మార్గాలు అందించడం. శిక్షణలో ఫీల్డ్ విజిట్ ద్వారా ప్రత్యక్ష ప్రదర్శన నిర్వహించి, రైతులకు అప్లికేషన్ వినియోగాన్ని చూపించారు. ప్లాంట్ ప్రొటెక్షన్ ఆఫీసర్ ఆర్. సునీత ఈ అప్లికేషన్ రైతుల సమయానుకూల అభివృద్ధికి ఎలా దోహద పడుతుందో వివరించారు. రాష్ట్ర వ్యవసాయశాఖ నుండి వెంకట రెడ్డి, ప్లాంట్ ప్రొటెక్షన్ ఆఫీసర్, మరియు (సిఐపీఎంసి) సహాయక అధికారులు హోన్నప్పగౌడ, బసవన్నప్ప పాల్గొన్నారు. జిల్లా వ్యవసాయ అధికారిణి కె. చంద్రకళ, ఎన్.ఎం. వెంకట రమణ రెడ్డి, ఏడీఏ, ఎం. శిరీష, జిల్లాలోని మండల వ్యవసాయ అధికారులు పాల్గొని, రైతులను ఈ కొత్త సాంకేతికత గురించి అవగాహన కల్పించారు. రైతులు ఈ శిక్షణ ద్వారా ఎన్పీఎస్ఎస్ మొబైల్ అప్లికేషన్ వాడటం సులభమని తెలిపారు. చీడపీడల సమస్యలను తక్షణం ఎదుర్కొనే అవకాశం కలిగిందని, ఇది వారి పంటల పరిరక్షణకు ఉపయోగకరంగా ఉందని అన్నారు. ఈ శిక్షణ కార్యక్రమం రైతులకు సాంకేతిక పరిజ్ఞానాన్ని చేరువ చేస్తూ, పంటల భద్రతను పెంపొందించడంలో నూతన ఆవిష్కారంగా నిలిచింది.



# ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు వరం

● మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి



చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి.

శామీర్‌పేట్, మేజర్ న్యూస్ (నవంబర్ 22)ః ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు నిజమైన వరమని మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. శుక్రవారం మూడు చింతలపల్లి మండలంలో జరిగిన కార్యక్రమంలో జగన్ గూడ గ్రామానికి చెందిన రాయి బాలకృష్ణకు రూ. 45 వేలు, కొమ్ము రాజమ్మకు రూ. 19 వేలు, సిహెచ్. మహేశ్వరికి రూ. 25 వేలు, మూడు చింతలపల్లి గ్రామానికి చెందిన మహంకాళి వైష్ణవికి రూ. 45 వేలు వైద్య నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన చెక్కులను బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అర్హులైన ప్రతి ఒక్కరికీ ముఖ్యమంత్రి సహాయనిధి పథకాన్ని వర్తింపజేసేందుకు అర్హులైన వారిని ప్రోత్సహించాలని స్థానిక నాయకులను కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రజల శ్రేయస్సు కోసం ఉపయోగిస్తుందని, అవసరమైన వారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మూడు చింతలపల్లి మాజీ సర్పంచ్ జాం రవి, జగన్ గూడ మాజీ సర్పంచ్ చందుపట్ల విష్ణువర్ధన్ రెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు వలం దాస్ మురళి గౌడ్, చెక్కల నరసింహులు ముదిరాజ్, బి. నర్సింహులు, తూము శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు. ఈ చెక్కుల పంపిణీ కార్యక్రమం స్థానికంగా మంచి స్పందన అందుకుంది.

# జనాభా ప్రాతిపాదికన బీసీలకు రిజర్వేషన్‌లు కల్పించాలి



బీసీ కమిషన్ చైర్మన్‌కు వినతి పత్రం ఇస్తున్న బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు మన్నె బస్వరాజ్ యాదవ్

కొడంగల్, మేజర్ న్యూస్ (నవంబరు 22): జనాభా ప్రాతిపాదికన చట్ట సభల్లో బీసీలకు రిజర్వేషన్‌లు కల్పించాలని బీసీ సంక్షేమ సంఘం కొడంగల్ నియోజకవర్గ అధ్యక్షుడు మన్నె బస్వరాజ్‌యాదవ్ అన్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో శుక్రవారం బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్‌కు బీసీల సమస్యలపై ఆయన వినతి పత్రం అందించారు. కేంద్ర ప్రభుత్వంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు, స్థానిక సంస్థల ఎన్నికల్లో 50 శాతం రిజర్వేషన్‌లు, కులవృత్తుల వారికి బడ్జెట్‌లో ప్రత్యేక నిధులు కేటాయించాలని, ఈడబ్ల్యూస్ రిజర్వేషన్‌లను తొలగించాలన్నారు. రాష్ట్ర బీసీ కమిషన్‌కు సెంట్రల్ ఎలక్షన్ కమిషన్‌గా రాజ్యాంగ హోదాతో పాటు ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ తరహాలో బీసీలకు నిధులు కేటాయించాలన్నారు. చట్టసభల్లో బీసీ మహిళలకు రిజర్వేషన్‌ల కల్పన, ఎస్సీ, ఎస్టీ అట్రాసిట్ మాదిరిగా బీసీలకు అట్రాసిటి యాక్టు అమలు చేయాలన్నారు. మండల కమిషన్ రిజర్వేషన్ లోని అన్నీ సూచనలను అమలు చేస్తూ ఉచిత విద్య, వైద్యం, నిరుపేదలకు ఇళ్లు, భూమి లేని వారికి భూమి కేటాయించాలని కోరారు.

## జన్మదిన వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మహేరెడ్డి



దోమ, మేజర్‌న్యూస్ (నవంబర్ 22)ః దోమ మండల పరిధిలోని మోత్కూర్ గ్రామంలోని చాకలి నందయ్య మనువాడు దేవాన్ష్ మొదటి జన్మదిన వేడుకల్లో పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి పాల్గొని కుమారుడిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి మల్లేశం,దోమ మాజీ సర్పంచ్ కె.రాజిరెడ్డి, పరిగి,చౌడాపూర్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు,సుధాకర్ రెడ్డి, కుల్కచర్ల మాజీ జడ్పీటీసీ రాందాస్ నాయక్, మాజీ ఉపసర్పంచ్ కారణం శ్రీకాంత్ రావు,సుధాకర్ రెడ్డి,సంతోష్, మడుగు పాండు,చాకలి నర్సింలు, దుద్యాల వెంకటయ్య,బంక శ్రీనివాస్, అమర్నాథ్ రెడ్డి,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాలలను, అంగన్వాడీ సెంటర్లను పరిశీలించిన ఎంపీడీవో మహేష్ బాబు





దోమ, మేజర్‌న్యూస్ (నవంబర్ 22)ః ప్రాథమికోన్నత పాఠశాల శివారెడ్డి పల్లి, బాస్ పల్లి పాఠశాలలను మధ్యాహ్న భోజన కార్యక్రమం మెనూ ప్రకారం ఏజెన్సీ వారు చేస్తున్నారా లేదా అని తనిఖీ చేశారు. అందులో భాగంగా బియ్యంలో పురుగులు, రాళ్లు,లేకుండా చూడవలసిన బాధ్యత ఏజెన్సీ వారిపై, సంబంధిత ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతనే రెండు మూడుసార్లు బియ్యమును కడిగి వండవలసిందిగా సంబంధితలకు ఆదేశించారు. వాడే ప్రతి వస్తువు కూడా శుభ్రంగా కడిగి ఉపయోగించవలసిం దిగా కోరడమైనది అని తెలిపారు. అంగన్వాడీ సెంటర్లను వారికి సరఫర చేయబ డిన బియ్యము, పప్పు, పాలు, గుడ్లు, బాలామృతం ఇతర పదార్థాలు వాటి డేట్‌ను చూసి మాత్రమే ఉపయోగించవలసిందిగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రవి, సమీరా, ప్రధానోపాధ్యాయులు అంగన్వాడి టీచర్లుతదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

● కార్యకర్త కుటుంబానికి అండగా బొంపల్లి కాంగ్రెస్ పార్టీ



ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

దోమ, మేజర్ న్యూస్ (నవంబర్ 22)ః దోమ మండల పరిధిలోని బొంపల్లి గ్రామానికి చెందిన బోడా నర్సింలు తల్లి బాలమ్మ అనారోగ్యంతో మరణించారు. ఈ విషయం తెలుసుకున్న బొంపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అంత్యక్రియలకు ఆర్థిక సహాయము చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్తల కు అండగా ఉంటామని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు చంద్రశేఖర్, మహేష్, ఇంతయాజ్, యాదయ్య, ప్రభు, బషీర్, హైమద్, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్-2 పరీక్షల్లో పాల్గొనే మైనారిటీ అభ్యర్థులకు ఉచిత ఆఫ్ లైన్ మాక్ టెస్ట్‌లు

● జిల్లా మైనారిటీ సంక్షేమశాఖ అధికారి కె.హనుమంత్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (నవంబర్ 22)ః తెలంగాణ మైనారిటీ స్టడీ సర్కిల్, హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో గ్రూప్-2 పరీక్షల్లో పాల్గొనే మైనారిటీ అభ్యర్థుల (ముస్లిం, క్రైస్తవ, సిక్కు, జైన్, పార్సి మరియు బౌద్ధులు) కొరకు రెండు ఉచిత ఆఫ్ లైన్ మాక్ టెస్ట్ లను డిసెంబర్ 2,03,09,10 తేదీలలో ఉదయం, మధ్యానం నిర్వహించబోతున్నట్లు జిల్లా మైనారిటీ సంక్షేమశాఖ అధికారి కె.హనుమంత్ తెలిపారు. అర్హత మరియు ఆసక్తి గల మైనారిటీ అభ్యర్థులు తమ దరఖాస్తులను నవంబర్ 29 -తేదీ లోపు వికారాబాద్‌లోని కలెక్టర్ ఆఫీసు నందు గల మైనారిటీ కార్యాలయం, రెండవ అంతస్తు, ఎస్-17 నందు సమర్పించాలని జిల్లా మైనారిటీ సంక్షేమశాఖ అధికారి కె.హనుమంత్ రావు తెలిపారు. ఇతర వివరముల కొరకు మొబైల్ నెం: 9912740115 నందు సంప్రదించగలరు.

## చెల్లాపూర్ గ్రామంలో ప్రో కబడ్డీ ప్రారంభం



దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (నవంబర్ 22)ః మండలం లోని చెల్లాపూర్ గ్రామంలో మైబ్ సాన్ జాతర సందర్భంగా శివాజీ అసోసియేషన్ ఆధ్వర్యంలో 10 వ సీజన్ ప్రో కబడ్డీ టోర్నమెంట్‌ను ఎస్ఐ రవి గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రవి గౌడ్ మాట్లాడుతూ క్రీడలు ఆడడం వల్ల శారీరకంగా దృఢత్వానికి తోడ్పడతాయని తెలిపారు. గెలుపు ఓటమిలు సహజం అన్నారు. క్రీడా స్ఫూర్తితో ఆడాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఎస్ఐ రవి గౌడ్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వెంకట్రావు కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉప అధ్యక్షులు బోడి వెంకట్ రెడ్డి, వెంకట్ రాములు మాజీ ఎంపిపిపటేల్ విజయ్ కుమార్ మాజీ సర్పంచ్ శరణయ్య, మాజీ జడ్పీటీసీ పకిరప్ప, లింగప్ప, ఏబీఏన్ రిపోటర్ హన్మంతు, 6టివి రిపోటర్ రాజప్ప కే శ్యామప్ప, సుంకరి శివకుమార్, యు నర్సింలు విద్యా సాగర్, పంచాయతీ సెక్రటరీ వెంకటేష్, మాజీ వార్డ్ మెంబెర్ సుంకరి శ్రీనివాస్, చింతకాయల రాములు ఎమ్ రాఘువేందర్ సూర్య రిపోటర్ శ్యామ్ సుందర్, కే రాజు, జీ కృష్ణ. పీటీలు మహేష్ నర్సింలు, కే నరేష్. గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## 104 హెల్త్ హెల్ప్ లైన్ సేవా విభాగములో ఉద్యోగ అవకాశాలు

కీసర, మేజర్ న్యూస్: 104 హెల్త్ హెల్ప్ లైన్ సేవా విభాగంలో ఉద్యోగాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని మేడ్చల్ జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ షేక్ జాన్ షాహిద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు తమ దరఖాస్తులను వెంటనే సమర్పించాలని సూచించారు. అర్హతలు: బీఎస్సీ జీవవిజ్ఞాన శాస్త్రం, బి.ఫార్మసీ, డి.ఎంఎల్టీ, ఏఎన్ఎం మరియు జిఎన్ఎం విద్యార్హతలతో పాటు, అభ్యర్థుల వయస్సు 30 సంవత్సరాల లోపు ఉండాలి. విధుల సమయం షిఫ్ట్ ప్రకారం 8 గంటలుగా ఉంటాయి. వేతనం రూ. 15,800గా నిర్ణయించబడింది. ఖాళీలు మొత్తం 30 ఉన్నాయి. ఉద్యోగానికి సంబంధించిన పూర్తి వివరాలకు సంబంధిత నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

# సర్వే వివరాలు తప్పులు లేకుండా నమోదు చేయాలి : ప్రత్యేకాధికారి శ్రీలక్ష్మి

## వేగంగా సర్వే పూర్తి చేయాలి





మహేశ్వరం,మేజర్‌న్యూస్(నవంబరు22): సర్వే వివరాలు తప్పులు లేకుండా నమోదు చేయాలని మండల ప్రత్యేకాధికారి శ్రీలక్ష్మి అన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాయలం డేటా ఎంట్రీ శిక్షణ కార్యక్రమాన్ని వివరించారు.అనంతరం ఎంపీడీవో శైలజారెడ్డితో కలసి మోడల్ స్కూల్ ను, రైతు వేదిక వద్ద దాన్యము కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...కుటంబ సర్వేను సామాజిక ఆర్థిక ,విద్యా రాజకీయ కుల సర్వే కంప్యూటర్ ఆపరేటర్ల చిత్తశుద్ధితో పనిచేయాలని అన్నారు.చిన్న పొరపాట్లకు కూడా తావివ్వకుండా క్వాలిటీ డేటా ఎంట్రీ ప్రధాన లక్ష్యంమని అన్నారు.సర్వేపై ప్రజలు అపోహలు పెట్టుకోవదన్నారు. ఈకార్యక్రమంలో పంచాయితి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు విద్యార్థులకు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

### ★నారాయణ స్కూల్స్ లో జోనల్ స్పోర్ట్స్ మీట్ వేడుకలు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (నవంబర్ 22):క్రీడలతో విద్యార్థులకు శారీరక,మానసిక ఉల్లాసం లభిస్తుందని ఎల్బీనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు.వనస్థలిపురం నారాయణ స్కూల్స్ జోనల్ స్పోర్ట్స్ మీట్ ప్రీమియర్ లీగ్ వేడుకలు శుక్రవారం సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఎల్బీనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, రాచకొండ డిసిపి ప్రవీణ్ కుమార్ లు ముఖ్య అతిథులుగా పాల్గొని, జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేమాట్లాడుతూ. నారాయణ విద్యా సంస్థలు విద్యార్థులకు అత్యున్నతమైన అకడమిక్ కరిక్యులంతోపాటు విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ఉపయోగపడే విధంగా ఆటలు, పాటలు, వ్యాయామాలు,కో-కరిక్యులర్ యాక్టివిటీస్ కి కూడా ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు.అనంతరం విద్యాసంస్థల జనరల్ మేనేజర్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ. నారాయణ యాజమాన్యం తల్లిదండ్రుల ఆకాంక్షల మేరకు, విద్యార్థుల అభివృద్ధి కోసం నిరంతరం వినూత్నంగా ఆలోచిస్తూనే ఉంటుందని హర్షం వ్యక్తం చేశారు. అందులో భాగంగానే విద్యార్థులను శారీరకంగా, మానసికంగా ఆరోగ్యవంతులను చేయటం కోసం ఈ జోనల్ స్పోర్ట్స్ పోటీలను ఏర్పాటు చేయటం జరుగుతుందన్నారు.వనస్థలిపురం జోన్ ఏజీఎం రవీంద్రబాబు మాట్లాడుతూ. ఈ స్పోర్ట్స్ పోటీలకు విద్యార్థులను ప్రోత్సహించిన తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, పీఈటీలకు, వైస్- ప్రిన్సిపల్స్ కు, ప్రిన్సిపల్స్ అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు, అభినందనలు తెలియజేశారు. ఎంతో వేడుకగా జరిగిన ఈ స్పోర్ట్స్ మీట్ లో ఏజీఎం లు మనోహర్ రెడ్డి, రమణారెడ్డి, రీసెర్చ్ అండ్ డెవలప్ మెంట్ విభాగ అధ్యక్షులు శివరంజని ,మహేశ్వరి, మీనా ,అకడమిక్ డీన్స్, కో-ఆర్డినేటర్స్, సాఫ్ట్ స్కిల్స్ ట్రైనర్స్, అధ్యక్షులు, టీచింగ్ అండ్ నాన్ టీచింగ్ స్టాఫ్ మెంబర్స్ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కేంద్ర బిజెపి ప్రభుత్వ విధానాలను ఎండగట్టాలి

**- ఇచ్చిన హామీలను కాంగ్రెస్ వెంటనే నెరవేర్చాలి - సిపిఐ (ఎం)పార్టీ రాష్ట్రకార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వేస్లీ**



యాచారం,మేజర్ న్యూస్ (నవంబర్ 22) కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఉపయోగ పడే పనులు తప్పా అన్నీ పనికి మాలిన పనులు చేస్తూ ప్రజలను ఇబ్బందులకు గురి చేయడమే లక్ష్యంగా పని చేస్తున్నాయని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వేస్లి ఆరోపించారు. శుక్రవారం మండల పరధిలోని చింతుల్ల గ్రామంలో సి పి యం గ్రామ శాఖ మహాసభలు కార్యక్రమం లో జాన్ వెస్లీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బిజేపి ప్రభుత్వం అనేక విధ్వంసాలకు పాల్పడుతూ కుల, మత చిచ్చులు పెడుతూ, పేదలను నిరుపేదలను, శ్రీమంతులను ఉన్నతంగా తీర్చి దిద్దడమే లక్ష్యంగా పనిచేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

కేంద్రంలో బిజేపి ప్రభుత్వం సామాజికంగా ప్రజలను మోసం చేస్తూ వంచిస్తుంటే, రాష్టం లో కాంగ్రెస్ పార్టీ ఉచిత హామీలు ఎన్నో చెప్పి అధికారం లోకి వచ్చి కాలం వెల్లదిస్తుందని ఆవేదన చెందారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, పేదలకు ఇండ్ల స్థలాల పట్టాలు, ఇందిరమ్మ ఇండ్లను కేటాయించాలని, ఉపాధిపరిశ్రలు ఏర్పాటు చేసి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, ఫార్మా సీటి రద్దు చేయాలని డిమాండ్ చేశారు.జిల్లా, మండలం సమగ్రంగా అభివృద్ధి చెందాలంటే ధరణి సమస్యలు, అసంఘటిత కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలన్నారు.

విద్య, వైద్య సౌకర్యం ప్రజలందరికీ ఉచితంగా అందించాలని, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, ప్రైవేట్ రంగాల్లో కూడా రిజర్వేషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం గ్రామ శాఖ మహాసభల గ్రామ శాఖ కార్యదర్శులను ఎన్నుకున్నారు. మొదటి కార్యదర్శిగా ఏం జె వినోద్ కుమార్ , రెండవ కార్యదర్శిగా ఏం ఆర్ భగత్ , మూడవ కార్యదర్శి యం మహేందర్ లను ఏకగ్రీవంగా నియమించారు. ఈ కార్యక్రమంలో సి పి యం జిల్లా కార్యదర్శి కాడిగళ్ళ భాస్కర్, సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి. మధుసూదన్ రెడ్డి, పగడాల యాదయ్య, బోడ సామేల్, మండల కార్యదర్శి ఆలంపల్లి నర్సింహా, జిల్లా కమిటీ సభ్యులు పి. అంజయ్య, మండల కార్యదర్శి వర్గ సభ్యులు పెండ్యాల బ్రహ్మయ్య, జంగయ్య, చందునాయక్, చింతుల్ల గ్రామ పార్టీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంఆర్‌పీఎస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### ★మహజన సోషలిస్ట్ పార్టీ జిల్లా అధ్యక్షులు రావుగల్ల బాబు

కందుకూరు, మేజర్‌న్యూస్ ( నవంబర్ 22):ఎమ్మార్పీస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మహజన సోషలిస్ట్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రావుగల్ల బాబు పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన పత్రిక ప్రకటనలో తెలుపుతూ... ఎంఆర్‌పీఎస్ జాతీయ నాయకులు మంద కృష్ణ మాదిగ దేశాలతో ఆదివారం ఉదయం 11 గంటలకు కందుకూరు మండల కేంద్రంలో మండల కమిటీని ఎన్నుకోవడం జరుగుతుందన్నారు. కార్యక్రమానికి మాదిగ జాతి నాయకులు, విద్యార్థులు, ఉద్యోగులు, మేదావులు, ఉప కులాల నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.



# ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని బీసీలందరూ విజయవంతం చేయాలి

**– తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి మనోజ్ పండ్ల**




గండిపేట్, మేజర్‌న్యూస్ (నవ ంబర్ 22) : బీసీల హక్కుల సాధనలో బీసీలందరూ భాగస్వాములు కావాలని తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం కార్యదర్శి మనోజ్ పండ్ల అన్నారు. బీసీల హక్కుల సాధన కోసం డిసెంబర్ 5, 6 వ తేదీలలో జరగబోయే బీసీలు ఛలో ఢిల్లీ కార్యక్రమం పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ ఆవిష్కరించారు. డిసెంబర్ 5 వ తేదీన మహాధర్నా, 6 వ తేదీన ఆల్ ఇండియా అఖిలపక్ష పార్టీల సమావేశం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం చేపట్టిన కుల గణన కార్యక్రమం విజయవంతంగా సాగుతజీందని అన్నారు. 29 రాష్ట్రాల్లో బీసీల కుల గణన కార్యక్రమాన్ని ఎన్డీయే ప్రభుత్వం నిర్వహించాలన్నారు. ప్రధాని మోడీ బీసీ అయినప్పటికీ బీసీల పట్ల సవితి తల్లి ప్రేమ చూపుతున్నారన్నారు. తక్షణమే జాతీయ కులగణన సర్వేను దేశవ్యాప్తంగా నిర్వహించాలన్నారు. దేశం స్వర్ణ భారత్‌గా మారాలంటే దేశంలో ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, అణగారిన, మైనార్టీ సోదరులకు సమన్యాయం చేయాలన్నారు. బీసీల పట్ల కేంద్రం చిన్నచూపు చూస్తే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని తెలిపారు. ఢిల్లీలో డిసెంబర్ 5, 6 వ తేదీలలో జరగబోయే మహాధర్నాను, అఖిల పక్ష సమావేశాలను 136 బీసీ కుల సంఘాలు, మేధావులు, పెద్దలు విజయవంతం చేయాలని కోరారు.

# ప్రజలకు ఉచిత వైద్యం,విద్య అందించాలి

### ★ధర్మసమాజ్ పార్టీ జిల్లా కన్వీనర్ అమరేందర్



కందుకూరు, మేజర్‌న్యూస్ ( నవంబర్ 22): రాష్ట్రంలో ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఉచిత వైద్యం, విద్య, ఉపాధి, ఇల్లు, భూమి అందించాలని ధర్మసమాజ్ పార్టీ జిల్లా కన్వీనర్ అమరేందర్ అన్నారు. శుక్రవారం మండల కన్వీనర్ చిన్నగల్ల అంజనేయులు ఆధ్వర్యంలో డిప్యూటీతహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా అమరేందర్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం అమలుకు స్థాధ్యం కాని 6 గ్యారంటీలను హమీ ఇచ్చిందని అన్నారు. పేద సామాన్య ప్రజలకు వైద్యం,విద్య ఖరీదుగా మారాయని ప్రభుత్వం ధర్మసమాజ్ పార్టీ 5 డిమాండ్‌లను అందించాలని అమరేందర్ డిమాండ్ చేశారు.కార్యక్రమంలో మండల నాయకులు భాస్కర్, మహిపాల్, పాల్గొన్నారు.

# షాద్‌నగర్ మార్కెట్ కమిటీ పాలకవర్గం ఎంపిక

**చైర్మన్‌గా ఎ.సులోచన, వైస్ చైర్మన్‌గా బాబర్‌ఖాన్**





ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (నవంబరు 22): షాద్‌నగర్ అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ నూతన కార్యవర్గాన్ని ఎంపికచేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. మార్కెట్ కమిటీ చైర్మన్‌గా కొందుర్గు మండలానికి చెందిన ఎ.సులోచన కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్‌గా షాద్‌నగర్ పట్టణానికి చెందిన మహ్మద్ అలీఖాన్ బాబర్, డైరెక్టర్లుగా కొర్ర రవి, బాలశౌరెడ్డి, చాకలి నర్సింలు, జానంపేట సురేష్, వెంకట నర్సింహ్మా, చింతగారి మల్లయ్య, చెదురువెల్లి భాస్కర్ గౌడ్, తిరిపిశెట్టి కరుణాకర్, పంది వెంకట్‌రెడ్డి, లాహోతి భరత్, కక్కునూరి సందీప్, తాడిశెట్టి నవీన్‌లతో పాటు కొందుర్గు పీఏసీఎస్ చైర్మన్‌లను డైరెక్టర్లుగా నియమించారు.

# అసైన్డ్ భూమిని పట్టాగా మార్చే డీల్‌పై చర్యలేవి..?



- రైతును పక్కదారి పట్టించిన సిబ్బంది తతంగంపై చర్చ
- అవినీతి ఆరోపణల్లో ఫరూఖ్‌నగర్ రెవెన్యూ శాఖ
- విచారణలో జాప్యం..తుది నివేదిక అందని వైనం



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (నవంబరు 22): కంచే చేను మేసిన చందంగా షాద్‌నగర్ నియోజకవర్గం ఫరూఖ్‌నగర్ మండల రెవెన్యూ శాఖలో అవినీతి ఆరోపణలు ఎదుర్కున్న సిబ్బందిపై చర్యలు తీసుకునేందుకు అధికారులు మీనమేషాలు లెక్కిస్తున్నారు. ఓ అసైన్డ్ భూమిని పట్టాగా మార్చేందుకు పక్కాగా డీల్ కుదుర్చుకొని రూ. 6.42 లక్షల రూపాయలను స్వీకరించిన రెవెన్యూ సిబ్బంది తతంగంపై స్థానిక తహసీల్దార్ పార్థసారథికి అక్టోబర్ 15న ఫిర్యాదు అందింది. నెల రోజులు గడిచిపోయినప్పటికీ ఈ వ్యవహారంపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వెనక మతలబు ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. రెవెన్యూ కార్యాలయంలో గతంలో రికార్డు అసిస్టెంట్‌గా పనిచేసిన పోలె నరేందర్ బూర్గుల గ్రామంలోని సర్వే నెం.575లో గల 2.17 ఎకరాల అసైన్డ్ భూమికి సంబంధించి ధరణిలో ల్యాండ్ టైప్, ట్రాన్‌జెక్షన్ స్టేటస్‌ను మార్చేందుకు దాదాపు 14 లక్షల రూపాయల డీల్ కుదిరినట్లు ఆరోపణలు వచ్చాయి. ఇందులో భాగంగా ఈ అక్రమ తతంగాన్ని నిర్వహించేందుకు కార్యాలయంలోని సిబ్బంది పోలె నరేందర్ రైతు వద్ద 6.42 లక్షల రూపాయలు తీసుకొని పని చేయకపోవడంతో బాధితులు స్థానిక తహసీల్దార్ పార్థసారథికి లిఖితపూర్వక ఫిర్యాదు చేశారు. దీంతో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. దీనిపై తహసీల్దార్ పార్థసారథి అప్పటి ఆర్డీవో వెంకట మాధవరావు విచారణ జరిపి జిల్లా కలెక్టర్‌కు నివేదిక పంపించారు. అయితే ఈ క్రమంలో జిల్లా కలెక్టర్ శశాంక బదిలీ కావడం, ఆ తర్వాత ఆర్డీవో వెంకట మాధవరావు సైతం బదిలీ కావడంతో ఈ విచారణ ఫైల్ మరుగునపడింది. కొత్త అధికారులు బాధ్యతలు చేపట్టిన తర్వాత ఈ అంశం వారి దృష్టికి వచ్చిందా.. రాలేదా తెలియదు కానీ ఈ తతంగంలో రెవెన్యూ శాఖ ప్రతిష్ట మాత్రం ప్రజల్లో దెబ్బతింది. హైదరాబాద్‌కు చెందిన శివశంకర్ అనే వ్యక్తిని మధ్యవర్తిగా పెట్టి ఈ తతంగం నిర్వహించినట్లు తహసీల్దార్ బహిరంగ విచారణలోనే పోలె నరేందర్ ఒప్పుకున్న దాఖలాలు బహిర్గతమయ్యాయి. అయినప్పటికీ సిబ్బందిపై చర్యలు తీసుకోవడంలో ఉన్నతాధికారులు విఫలమయ్యారనే అప్రతిష్టను మూటకట్టుకున్నారు. ఇప్పటికే అనేక అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న కార్యాలయ సిబ్బంది పట్ల ప్రజలు గుర్రుగా ఉన్నారు. కార్యాలయంలో చేయి తడపనిదే చిన్న పనికూడా చేయడం లేదనే విమర్శలు బలంగా ఉన్నాయి. ఇంత పెద్ద వ్యవహారంలో డబ్బులు చేతులు మారితే చర్యలు తీసుకోవడంలో అధికారులు ఎందుకు వైఫల్యం చెందుతున్నారో అది వారికే తెలియాలి. ప్రస్తుతం ప్రజల దృష్టిలో కార్యాలయం అబాసుపాలు అయ్యింది. ఉన్నతాధికారులు ఇలాంటి ఘటనలపై చర్యలు చేపట్టకపోతే సభ్యసమాజానికి ఏం చెప్పాలనుకుంటున్నారో అర్థంకాని పరిస్థితి. ఇప్పటికైనా ఈ విచారణ నివేదిక బహిర్గతం చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అదేవిధంగా సదరు భూమిని పట్టాగా మార్చి కొనుగోలు చేయాలనుకున్న మరో వ్యక్తి ఈ తతంగం వెనక ఉన్నారు. అతను చెల్లించిన డబ్బులు ఇప్పుడు ఎవరిస్తారని ప్రశ్నిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. అదేగనక జరిగితే ఈ తతంగంలో కొత్తకోణం ఆవిష్కృతమవుతుంది.

# పాడిరైతు పిన్న రాజుకు కల్పతరువుగా మారిన జెర్సీఆవు

★15వ ఈతలో సైతం ఆరోగ్యవంతమైన దూడకు జన్మనిచ్చిన జెర్సీ ఆవు ★కల్పతరువుగా మారిన జెర్సీ ఆవు సంతతి పోషణతో ఆనందంలో పిన్నరాజు కుటుంబం



మాడ్గుల, మేజర్‌న్యూస్ (నవంబర్ 22): మాడ్గుల మండలం గుడితాండ గ్రామపంచాయతి సమీపంలో పాడిరైతు పిన్న రాజుకు చెందిన జెర్సీ రకం ఆవు శుక్రవారం 15వ ఈతలో ఆరోగ్యవంతమైన దూడకు జన్మనిచ్చింది. కొనుగోలు చేసినప్పటి నుండి ఇప్పటివరకు జెర్సీ రకం ఆవు సంతతితో పిన్న రాజు డైరీ ఫామ్ నిండు కుండలా మారి ఆయన కుటుంబాన్ని ఆనందానికి గురిచేస్తున్నది. ఈ సందర్భంగా పాడిరైతు రాజు మాట్లాడుతూ తమ కుటుంబానికి ఈ జెర్సీ ఆవు కల్పతరువుగా మారిందని, ఆరోగ్యవంతమైన దూడలకు జన్మనివ్వడమే కాకుండ అన్ని ఆవుల కంటే అధికంగా పాలు ఇవ్వడం జరుగుతున్నట్లు చెప్పారు. ఈ మేరకు పిన్న రాజు డైరీ ఫాంలో జెర్సీ ఆవు 15వ ఈతలో ఆరోగ్యవంతమైన దూడకు జన్మనిచ్చినట్లు తెలుసుకున్న గుడితాండ తాజా మాజీ సర్పంచ్ కాట్రావత్ స్వప్నసురేష్‌నాయక్, తాండవాసులు ఆవు, దూడలను చూసి పాడిరైతును అభినందించారు.



## ఐక్యతా ఫౌండేషన్ ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినీయోగం చేసుకోవాలి : ఆమనగల్లు ఎస్.ఐ వెంకటేష్







ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (నవంబర్ 22): దృష్టిలోపంతో ఇబ్బందులు పడుతున్న వారందరు ఐక్యతా ఫౌండేషన్ ద్వారా ఏర్పాటుచేసిన మెగా కంటివైద్య శిబిరాన్ని సద్వినీయోగం చేసుకోవాలని ఆమనగల్లు సబ్ ఇన్‌స్పెక్టర్ వెంకటేష్ కోరారు. స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వ ఆసుపత్రుల ఆధ్వర్యంలో కంటి వైద్య శిబిరాలు ఏర్పాటుచేయడం అభినంధణీయమని ఆయన పేర్కొన్నారు. ఆమనగల్లు పట్టణంలోని శ్రీలక్ష్మిగార్డెన్‌లో ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత మెగా కంటి వైద్యశిబిరం శుక్రవారం నాలుగోరోజుకు చేరింది. చెన్నై శంకరా నేత్రాలయా వారి సహకారంతో ఏర్పాటుచేసిన ఈ శిబిరానికి ఎస్.ఐ వెంకటేష్, ఐక్యతా ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ సుంకిరెడ్డి వరప్రసాద్‌రెడ్డిలు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శంకరా నేత్రాలయ వైద్యబృందం ఆధ్వర్యంలో సుమారు 600 మందికి కంటిపరీక్షలు నిర్వహించగా దృష్టిలోపం ఉన్నట్లు గుర్తించిన 320 మందికి ఉచితంగా కంటి అద్దాల పంపిణీ చేశారు.అదేవిధంగా 20 మందికి కంటి శుక్లాల పరేషన్ అవసరమున్నట్లు గుర్తించారు. ఈ సందర్భంగా ఎస్.ఐ వెంకటేష్, ఫౌండేషన్ ఈసి మెంబర్ వరప్రసాద్‌రెడ్డిలు దృష్టిలోపం ఉన్నట్లు గుర్తించినవారికి కంటిఅద్దాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఐక్యతా ఫౌండేషన్ వాలీంటీర్లు రచ్చ శ్రీరాములు, నరేందర్ గౌడ్, జైపాల్ రెడ్డి, కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, చంద్ర శేఖర్, మల్లేష్ నాయక్, కొండల్ రెడ్డి, గొడుగు మల్లయ్య, కొండల్ యాదవ్, రమేష్ నాయక్, రఘు, మల్లేష్, యాదయ్య, శేఖర్, కాకి శివ, శ్రీను, మహేష్, కళ్యాణ్, భాస్కర్ , వివిధ ప్రాంతాల పేదలు, శంకరా నేత్రాలయ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు నమోదును సద్వినియోగం చేసుకోండి

## రిటర్నింగ్ ఆఫీసర్, జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్



కొడంగల్, మేజర్ న్యూస్ (నవంబరు 22): ప్రత్యేక ఓటరు నమోదును సద్విని యోగం చేసు కోవాలని నియోజకవర్గ రిటర్నింగ్ ఆఫీసర్, జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ తెలిపారు. ఈ నెల 23, 24 తేదిల్లో రెండు రోజుల పాటు ప్రత్యేక ఓటరు నమోదును నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎస్ఎస్ఆర్-2025 ఓటరు నమోదు ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా రెండో సారి ఈ నెల 23, 24 తేదిల్లో (శని, ఆదివారం) నిర్వహించే ఓటరు నమోదులో కొత్త ఓటర్ల నమోదు, సవరణలు చేసుకోవచ్చు అన్నారు. బీఎల్‌వోలు ఆయా పోలింగ్ కేంద్రాల్లో అందుబాటులో ఉంటారని, జనవరి 1, 2025 నాటికి 18 సంవత్సరాలు నిండిన వారందరూ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఫారం-6 ద్వారా నూతన ఓటరు నమోదు, ఫారం-8 ద్వారా మార్పులు, చేర్పులు, ఫారం-7 ద్వారా చనిపోయిన వారి పేర్ల తొలగింపు కోసం దరఖాస్తు చేసుకోవచ్చు అన్నారు.

# నేడు కుల్కచర్ల మండలంలో ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి పర్యటన

- మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (నవంబర్ 22)ః కుల్కచర్ల మండలంలో నేడు పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి పర్యటించనున్నారని కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో పలు గ్రామాలకు చెందిన 104 మంది కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లబ్దిదారులకు అదే విధంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయా గ్రామాల నిరు పేదలకు ముఖ్య మంత్రి సహాయ నిధి చెక్కు లను వారి కుటుంబ సభ్యులకు అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సూచించారు.

# ప్రాథమిక పాఠశాలను అకస్మికతనికి చేసిన తహసిల్దార్



రికార్డులు పరిశీలిస్తున్న తహసిల్దార్

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (నవంబర్ 22)ః కుల్కచర్ల మండల కేంద్రంలోని అంగడి బజార్ ప్రాథమిక పాఠశాలను తహసిల్దార్ మురళీధర్ ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాలలో పలు రికార్డులు పరిశీలించి విద్యార్థులకు మధ్యాహ్నం అందిస్తున్న భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మౌలిక సదుపాయాలను సమకూరు స్తూ విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందిస్తూ చతుర్విధ ప్రక్రియలు నేర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అసంపూర్తి రోడ్డు పనులను ఆరు నెలలను పూర్తి చేయాలి

- పర్యావరణ అనుమతుల కోసం అటవీశాఖకు ఆదేశాలు
- రోడ్లను నాణ్యంగా ఉండే విధంగా పనులు చేపట్టాలి
- వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రతీక్ జైన్

తాండూర్ రూరల్, మేజర్ న్యూస్ (నవంబర్ 22 ): తాండూరు మండల పరిధిలోని జినుగుర్తి లో అసంపూర్తిగా ఆగిపోయిన రోడ్డు పనులను శుక్రవారం వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జై న్ పరిశీలించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ... జిల్లాలో అసంపూర్తిగా ఉన్న రోడ్లను ఆరు నెలల్లో పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించినట్లు పేర్కొన్నారు.జినుగుర్తి గేటు నుండి అడిగిచెర్ల వరకు రోడ్డు పనులను అటవీ శాఖ ,ఆర్ అండ్ బి అధికారులతో పరిశీలించారు.ఆర్ అండ్ బి రోడ్డు నుండి తాడేపల్లి వరకు బీటీ రోడ్డు మార్చేందుకు రూపాయలు 7.45 కోట్ల నిధులను మంజూరు చేసిందని గుండ్లమడుగు తాండ నుండి జినుగుర్తి తండా వరకు అడవి చివర్లో మూడు కిలోమీటర్ల గుండ్లమడుగు తండా అప్పటి అటవి శాఖ అధికారులు నిరాకరించడంతో పనులు ఆగిపోయాయని వాటిని త్వరలో పూర్తి చేసేందుకు అటవి శాఖ, రోడ్డు భవనాల శాఖ అధికారులు సమీక్షించి రోడ్లు త్వరలో పూర్తిచేసేలా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ప్రజలు కోరిన మేరకు రోడ్డును పూర్తి చేసేలా స్థానిక శాసనసభ్యులు బియ్యాన్ని మనోహర్ రెడ్డి ప్రత్యేక చర్యలు చేపట్టారు.ఈ రోడ్డు పనులు గుర్తుచేందుకు జిల్లా కలెక్టర్ కార్యాలయం అటవీశాఖ, ఆర్ అండ్ బి శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించి పూర్తి చేసిన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.ఇందుకు జిల్లా ప్రత్యేక చొరవ తీసుకొని త్వరలో పనులు పూర్తి చేసే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. రోడ్డు పనులలో నాణ్యతతో కూడిన పనులను పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలోట్రైనీ కలెక్టర్ ఉమా హారతి ,సబ్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్ ,జిల్లా ఫారెస్ట్ అధికారి జ్ఞానేశ్వర్, ఆర్ అండ్ డి ఈ శివకుమార్ , తాసిల్దార్ తారా సింగ్‌లు ఉన్నారు.

## అగ్గనూర్ పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రతీక్ జైన్

యాలాల మేజర్ న్యూస్ (నవంబర్ 22): మండలం పరిధిలోని అగ్గనూరు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్.. శుక్రవారం పాఠశాలను తనిఖీ చేసి మధ్యాహ్న భోజనంను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. పాఠశాల వంట గదిని, వంటకు వినియోగించే బియ్యాన్ని, స్టోర్ రూమ్‌లోని నిత్యావసర సరుకులను అన్నింటిని పరిశీలించారు. ఎక్కడ ఎలాంటి పొరపాటు జరుగకుండా విద్యార్థులకు నాణ్యమైన భోజనం అదించాలని వంట గదిని పరిశుభ్రంగా ఉంచాలని అధికారులకు ఆదేశించారు. మధ్యాహ్నం భోజనాన్ని హెడ్ మాస్టర్, ఉపాధ్యాయులు పరిశీలించి రుచి చూసిన తర్వాతనే విద్యార్థులకు వడ్డించాలని అధికారులకు ఆదేశించారు.కలెక్టర్‌తో పాటు తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి, ఎమ్మార్వో అంజయ్య, ఎంఈఓ సుధాకర్ రెడ్డి, ఆర్ఐ వేణు సంబంధిత అధికారులు ఉన్నారు.



ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న దృశ్యం.

# ఫరూఖ్‌నగర్‌లో శివలింగం మాయం

## సంఘటన స్థలాన్ని పరిశీలించిన పట్టణ సీఐ



పట్టణ సిఐతో మాట్లాడుతున్న బిజెపి నాయకుడు పీవిఆర్

ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (నవంబరు 22): ఫరూఖ్‌నగర్‌లోని వివేకానంద కాలనీలో గల బసవన్న దేవాలయ ఆవరణలో గురువారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు శివలింగాన్ని ఎత్తుకెళ్లారు. ఈ విషయము శుక్రవారం వెలుగు చూడడంతో స్థానికులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పట్టణ సీఐ విజయ్ కుమార్ సంఘటనా స్థలాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు. దేవాలయంలో విగ్రహ పునఃప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా గతంలో కాశీ నుండి తెప్పించిన శివలింగాన్ని ప్రతిష్టించగా భిన్నమైన శివలింగం ఆలయ ఆవరణలో ఉంచారు. అయితే కొందరు దుండగులు ఆ శివలింగాన్ని మాయం చేయడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. శివలింగాన్ని కావాలనే ఎవరైనా తీసుకెళ్లారా లేక ఇది ఆకతాయిల పనా అనేది పోలీసు విచారణలో తేలాల్సి ఉంది.

**ఈ సంఘటన దారుణం – పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి**

ఆలయ ఆవరణలో ఉన్న శివలింగాన్ని ధ్వంసం చేసి మాయం చేసిన ఘటన దురదృష్టకరమని, ఇందుకు సంబంధించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి డిమాండ్ చేశారు. విగ్రహం ధ్వంసం చేసి హిందువుల మనోభావాలు దెబ్బతీస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. ఆలయంలో జరిగిన సంఘటనపై బీజేపీ, వీహెచ్‌పి నాయకులు కాసేపు ఆలయం బయట ఆందోళన వ్యక్తం చేశారు. ఆలయాన్ని సందర్శించిన వారిలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత అగ్గనూరి బస్వం, గంగనమోని సత్తయ్య, బీజేపీ నాయకులు మూలమఠం అమర్‌నాథ్, చెట్ల వెంకటేష్, మోహన్‌సింగ్, ఆకుల ప్రదీప్, రుమాండ్ల రామచంద్రశేఖర్, కమలాపురం రమేష్, రామాంజనేయులు, గుండాల రమేష్‌లు ఉన్నారు.



ఆలయ ఆవరణలో శివలింగం ఘటనను పరిశీలిస్తున్న పోలీసులు

## వరి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



అధికారులో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రతీక్ జైన్

బషీరాబాద్ మేజర్ న్యూస్ (నవంబర్ 22):
మండల పరిధిలోని కాశీం పూర్ గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ ప్రతీక్ జైన్ శుక్రవారం నాడు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఐకెపి సిబ్బందితో కావాల్సిన సామాగ్రి గురించి అడిగి తెలుసుకున్నారు రావాల్సిన మెటీరియల్ మిషన్ల గురించి అధికారులకు తో ఫోన్లో మాట్లాడుతూ రావాల్సిన తాడిపత్రిలు సన్న వడ్లు మిషన్ త్వరగా కేంద్రానికి అందే విధంగా చూడాలని ఆదేశించారు అనంతరం రైతులతో మాట్లాడుతూ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. సన్నరకం వరికి రూ.500ల బోనస్ ఇవ్వాలన్నారు. ఎంత ధాన్యం కేంద్రానికి వచ్చిందని ఆరా తీశారు. కార్యక్రమంలో సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, డి ఎస్ ఓ, తాసిల్దార్ వై వెంకటేశం, ఏటీఎం పద్మారావు, ఏపిఎం సేవ్య రాథోడ్, స్థానిక రైతులు పాల్గొన్నారు.

## చెరువును కాపాడాలని రైతుల వినతి



చెరువు తూమును జేసీబీతో తొలగించిన దృశ్యం

కందుకూరు, మేజర్‌న్యూస్ ( నవంబర్ 22):
చెరువును కాపాడాలని రైతులు విన్నవించారు. కందుకూరు మండలం చిప్పలపల్లిలో గుంటివాని చెరువును తమ పొలంలో ఉందని గ్రామానికి చెందిన లక్ష్మీ నారాయణరెడ్డి, అతని కుమారులు చెరువును కబ్జా చేశారని, చెరువుకు ఉన్న రెండు తూములను జేసీబీతో తొలగించారని ఆరోపిస్తున్నారు. మార్చి 11,2024 న మండల తాహసీల్దార్‌కు ఫిర్యాదు చేశామని వారు పేర్కొన్నారు. అట్టి చెరువును కాపాడాలని రైతులు భూపతిరెడ్డి, భాస్కర్‌రెడ్డి, అనిల్‌రెడ్డి, మహిపాల్ రెడ్డి, బుచ్చిరెడ్డిలు కోరుచున్నారు.

## అక్రమ మట్టి తవ్వకాలపై అధికారుల చర్యలు వాహనాల స్వాధీనం, కేసు నమోదు



సూర్య
www.suryaa.com
21 Nov 2024 - Page 1

రెచ్చిపోతున్న మట్టి మాఫియా..!

ప్రభుత్వ భూమినీ వదల్లేదు
కొండన్నగూడలో విచ్చలవిడిగా తవ్వకాలు
రాత్రయితే చాలు మట్టి రవాణా జోరు

మంగళవారం రాత్రి జేసీబీతో మట్టిని తవ్వుతున్న దృశ్యం

టిప్పర్‌తో మట్టిని రవాణా చేస్తున్న దృశ్యం

షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (నవంబరు 20): షాద్‌నగర్ నియోజకవర్గంలో మట్టి మాఫియా ఆగడాలు రోజురోజుకు పేట్రేగిపోతున్నాయి. ఎలాంటి అనుమతులు లేకుండా మట్టి తవ్వకాలు జరిపి విక్రయాలు కొనసాగిస్తున్నారు. నియోజకవర్గంలోని కేశంపేట, కొత్తూరు, ఫరూఖ్‌నగర్, కొందుర్గు, చౌదరిగూడ, నందిగామ మండలాల్లోని పలు గ్రామాల్లో రాత్రి సమయంలో మట్టి రవాణ జోరుగా కొనసాగుతుంది. మట్టి విక్రయాలు జరిపి డబ్బు సంపాదించే పని పెట్టుకున్న కొందరు వ్యక్తులు ఒక ముఠాగా ఏర్పడి వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. కేశంపేట మండలంలోని వేముల్‌నర్వ, సంగెం, కొత్తపేట, కేశంపేట గ్రామాలతో పాటు ఫరూఖ్‌నగర్ మండలంలోని దూసకల్, కొండన్నగూడ, కడియాలకుంట తండా, కమ్మదనం గ్రామాల్లో మట్టి వ్యాపారం జోరందుకుంది.

**ప్రభుత్వ భూమినీ వదల్లేదు** ఫరూఖ్‌నగర్ మండలంలోని కొండన్నగూడ గ్రామంలో సర్వే నెం.53లో ప్రభుత్వ భూమి ఉంది. అయితే గ్రామానికి చెందిన కొందరు బడా నాయకుల పేర్లు చెప్పి ప్రభుత్వ భూమిలో అక్రమంగా మట్టి తవ్వకాలు చేపడుతున్నారు. ఇందులో భాగంగానే మంగళవారం రాత్రి జేసీబీలు, టిప్పర్ల ద్వారా పెద్ద ఎత్తున మట్టిని తవ్వి ఇతర ప్రాంతాలకు తరలించారు. రాత్రి వేళల్లో ఎవరు మట్టి తరలింపుకు అభ్యంతరం చెప్పరని భావించిన వారు యథేచ్ఛగా తమ పని కానిచ్చేస్తున్నారు. అయితే మంగళవారం మట్టి అక్రమ తవ్వకాలకు సంబంధించి సామాజిక మాధ్యమాల్లో ఫొటోలు, వీడియోలు వైరల్ అయ్యాయి. గతంలో కూడా దూసకల్, కొండన్నగూడ గ్రామాల పరిధిలో రైతులకు చెందిన పట్టా భూముల నుండి పదుల సంఖ్యలో వాహనాలను పెట్టి మట్టిని రవాణా చేసి సొమ్ము చేసుకున్న సంఘటనలు ఉన్నాయి.

షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (నవంబరు 22): షాద్‌నగర్ నియోజకవర్గంలో అక్రమంగా రాత్రి సమయంలో మట్టి తవ్వకాలు, రవాణా జరుగుతున్నాయంటూ గురువారం సూర్య దినపత్రికలో "రెచ్చిపోతున్న మట్టి మాఫియా" శీర్షికన ప్రచురితమైన కథనానికి రెవెన్యూ అధికారులు స్పందించారు. గురువారం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఫరూఖ్‌నగర్ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సలీం కొండన్నగూడ గ్రామంలోని సర్వే నెం.53లోని ప్రభుత్వ భూమిని పరిశీలించారు. మంగళవారం రాత్రి అక్రమంగా మట్టి తరలించిన విషయం వాస్తవమేనని, మట్టి తవ్వకాల కోసం నెంబరు ప్లేటు లేని జేసీబీ వాహనాన్ని వాడినట్లు ఆయన గుర్తించారు. అంతేకాక మట్టి తరలింపు కోసం టీఎస్12యుఈ4356, టీఎస్31ఎఫ్1388 నెంబర్లు గల టిప్పర్లను ఉపయోగించారని గుర్తించి వాహనాలను సీజ్ చేసి కేసు నమోదు చేశారు. అదేవిధంగా కొత్తూరు మండల పరిధిలోని కొడిచర్ల గ్రామ శివారులోని ప్రభుత్వభూమి సర్వే 198/24లో మట్టి తరలించినందుకు గాను కేసులు నమోదు చేసినట్లు కొత్తూరు తహసీల్దార్ ఉన్నతాధికారులకు నివేదికలు అందించారు. కాగా కేశంపేట, నందిగామ, కొందుర్గు, చౌదరిగూడ మండలాల్లో మట్టి తవ్వకాలు జరగలేదని స్థానిక అధికారులు నివేదికలు ఇవ్వడం గమనార్హం.

# రైతులను బేషరతుగా విడుదల చేయాలి

▸▸ బీఆర్ఎస్ మండల అద్యక్షుడు చీరాల రమేష్ ▸▸ మండల కేంద్రంలో విలేకరుల సమావేశం ▸▸ పాల్గొన్న బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి బహదూర్



మంచాల, మేజర్ న్యూస్ (నవంబర్ 22): కొడంగల్ నియోజకవర్గంలోని లగచర్లలో అక్రమంగా అరెస్టు చేసిన ఎస్సీ, ఎస్టీ, బీసీ రైతులను బేషరతుగా విడుదల చేయాలని బీఆర్ఎస్ మండల అద్యక్షుడు చీరాల రమేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను వంచిస్తుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుటుంబం స్వలాభం కోసం లగచర్లలో ఫార్మాసిటీ పేరుతో రైతులను ఇబ్బందులకు గురిచేసి, బలవంతంగా భూములను లాక్కోవాలని చూస్తుందన్నారు. అక్రమాలను అడ్డుకున్న రైతులను భయాందోళనలకు గురిచేసి అక్రమంగా అరెస్టు చేస్తున్నారని, రైతులను వంచించిన ప్రభుత్వం ఎక్కడ కూడా తిరిగి అధికారంలోకి రాలేదన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి త్వరలో అదే గతి పడుతుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కాట్రోత్ బహదూర్, పిఏసిఎస్ మాజీ చైర్మెన్ బుస్సు పుల్లారెడ్డి, నాయకులు జంబుల కిషన్ రెడ్డి, మొగిలి వెంకటేష్, ఎండీ జానీ పాషా, పిసి తండా మాజీ సర్పంచ్ రాజు నాయక్, రావుల శంకర్, ప్రకాశ్ రెడ్డి, ఆవుల ప్రశాంత్ యాదవ్, రాజేష్, మల్లేష్, జెనిగె సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

**– ఆమనగల్లు ఏడిఏ ఆదిలక్ష్మి, ఎంపిడిఓ కుసుమమాధూరి**





ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (నవంబర్ 22): ప్రభుత్వం ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండ సంబంధిత అధికారులు చూడాలని ఆమనగల్లు వ్యవసాయ సబ్ డివిజన్ సహాయ సంచాలకురాలు,మండల ప్రత్యేక అధికారి ఆదిలక్ష్మి, మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి కుసుమమాధూరిలు కోరారు.రైతులు తాము పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తెచ్చేసమయంలో విధిగా నాణ్యత ప్రమాణాలు పాటించాలని వారు సూచించారు.ఆమనగల్లు సింగల్‌విండో ఆధ్వర్యంలో మార్కెట్ యార్డులో కొనుగోలు చేస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏడిఏ ఆదిలక్ష్మి, ఎంపిడిఓ కుసుమమాధూరిలు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సన్న రకం ఏ గ్రేడ్ వడ్లకు క్వింటాలుకి 2320 రూపాయల మద్దతు ధర, అదేవిధంగా సన్న రకం వడ్లకు 500 రూపాయల బోనస్ ప్రభుత్వం ఇస్తున్నట్లు చెప్పారు. రైతులు 17% తేమ ఉంటేనే వడ్లను విక్రయించాలని అనంతరం వడ్లు కొనుగోలు చేసే సింగిల్‌విండో అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం మండల పరిషత్ సమావేశ హాలులో వైద్య అధికారులు, ఏఎన్ఎం, హెల్త్ సూపర్‌వైజర్లు, ఆశా కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం ఆసుపత్రిని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారిణి ఆదిలక్ష్మి, ఎంపిడిఓ కుసుమమాధూరిలు మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో నార్మల్ డెలివరీల సంఖ్య పెంచాలని కోరారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తేనే రోగులకు ప్రభుత్వ ఆసుపత్రిపై నమ్మకం కలుగుతుందన్నారు. అదేవిధంగా యాంటీబయోటిక్స్ వాడడం వల్ల సైడ్ ఎఫెక్ట్స్ రావడం జరుగుతుందని తక్కువ మోతాదులో వాడి రోగాలను నయం చేయాలని వైద్య సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆసుపత్రి అభివృద్ధి నిధులను వైద్య పరికరాలకు సంబంధించి ఖర్చులకోసం నివేదిక అందజేయాలని ప్రత్యేక అధికారి ఆదిలక్ష్మి వైద్యాధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారులు మంజుల, పరీక్షిత్ నరేంద్ర, వైద్య సిబ్బంది ఉన్నారు.

# కార్మికుల జీతాలు పెంచాలి

**–ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కె.రామస్వామి**




చేవెళ్ల, మేజర్‌న్యూస్ (నవంబర్ 22): ప్రభుత్వాలు మారిన కార్మికుల జీవితాలు మారడం లేదని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు కె.రామస్వామి మండిపడ్డారు. శుక్రవారం చేవెళ్లలో ఏఐటీయూసీ మండల సమితి సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ....నిత్యవసర వస్తువుల ధరలు రోజురోజుకు పెరుగుతున్నాయని, ధరలకు అనుకూలంగా కార్మికుల జీతాలు పెరగడం లేదని ఆవేధన వ్యక్తం చేశారు. 2010నుండి ఇప్పటి వరకు వేతన సవరణ చట్టం అమలు చేయడం లేదన్నారు. చేవెళ్ల నియోజకవర్గంలో ఎన్నో కంపెనీలు పుట్టుకొస్తున్నాయని, స్థానిక నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వకుండా ఇతర రాష్ట్రాల నుండి కార్మికులను తీసుకువచ్చి తక్కువ జీతానికి ఎక్కువ పనిగంటలు చేయిస్తున్నారని ధ్వజమెత్తారు.కంపెనీలపై కార్మికశాఖ అధికారులు తనిఖీలు చేపట్టి యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రతి కార్మికుడికి రూ.26వేల జీతం ఇవ్వాలన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ, ఏఐటీయూసీ మండల అధ్యక్షులు శివ, మండల ప్రధాన కార్యదర్శి డప్పు శివయ్య, కార్యవర్గం కౌన్సిల్ సభ్యులు మంజుల, మీనాక్షి, పద్మ లలిత, రాంచెందర్, శ్రీను, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

# నేడు విద్యుత్తు ఉండని ప్రాంతాలు

బాలాపూర్ మేజర్ న్యూస్( నవంబర్ 22):లెనిన్ నగర్ ఫీడర్ పరిధిలో 11 కే వీ తిరుమలానగర్ ఫీడర్లు విద్యుత్ సరఫరాకు ఈనెల 23వ తేదీ శనివారం అంతరాయం ఏర్పడుతుందని ఏఈ వెంకటయ్య వెల్లడించారు.విద్యుత్ ఉండని ప్రాంతాలు వినాయక హిల్స్ ఫేస్ 1, 2, 3 ఎస్ ఆర్ హిల్స్, తిరుమల నగర్, స్వచ్ఛ నివాస్ కాలనీ, బృందావన్ కాలనీ, టెలికాం కాలనీలో విద్యుత్ సరఫరా ఉదయం 11 గంటల నుండి 11:30 వరకు విద్యుత్ సరఫరా ఉండదని ఏ ఈ ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు సహకరించగలరని కోరారు.

# నేడు విద్యుత్‌కు అంతరాయం

బాలాపూర్ మేజర్ న్యూస్( నవంబర్ 22):23వ తేదీ శనివారం మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని లెనిన్ నగర్ ఫీడర్ పరిధిలో విద్యుత్ సరఫరా ఉదయం 10 గంటలనుండి 10 గంటల 30 నిమిషాల వరకు అంతరాయం ఏర్పడుతుందని ఏఈ ఆపరేషన్ శ్రీనివాస్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. అంతరయం జరిగే ప్రాంతాలు శివ సాయి నగర్, బీరప్ప కాలనీ, వినాయక నగర్, లక్ష్మీ నగర్, ఎం ఆర్ ఆర్ కాలనీ, రోమా ఫేస్ వన్ టూ త్రీ ఫోర్, వైష్ణవి కాలనీ, ఏజీ ఆర్ కాలనీ, ద్వారకా హిల్స్,లక్ష్మీ దుర్గ కాలనీ, ఎం సి ఆర్ కాలనీ, మెట్రో సిటీ కాలనీ, వెంకటేశ్వర కాలనీలో విద్యుత్ సరఫరా ఉండదని వినియోగదారులు విద్యుత్ శాఖకు సహకరించాలని కోరారు.

# నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

జల్ పల్లి, మేజర్ న్యూస్ (నవంబర్ 22):నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని పహాడీ షరీఫ్ ఏ ఈ ఎల్ వి సత్యనారాయణ ఓ ప్రకటనలో తెలిపారు. 11 కె.వి జల్ పల్లి సబ్ స్టేషన్ నుండి మామిడిపల్లి లీడర్ పై చెట్ల కొమ్మలు తొలగించడం, 11 కెవి నిర్వహణ కారణంగా మామిడిపల్లి గ్రామం, అలిగూడ, జల్సా అపార్ట్మెంట్, చిట్టి బాబు హోటల్ పరిధి, మంచు టౌన్ షిప్, ఆర్ఆర్ మసాలా ఫామ్ హౌస్ ప్రాంతాలలో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ సత్యనారాయణ తెలిపారు.

# సమయపాలన పాటించని ఉపాధ్యాయులపై చర్యలు తప్పవు

**– ఆమనగల్లు ఎంఇఓ పాండు**



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (నవంబర్ 22): సమయపాలన పాటించని ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులపై శాఖాపరమైన చర్యలు తప్పవని ఆమనగల్లు మండల విద్యాధికారి పాండు హెచ్చరించారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థినీ, విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించేలా పాఠశాలల ప్రధానోపాధ్యాయులంతా ప్రత్యేక చొరవచూపాలని ఆయన పేర్కొన్నారు. మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు శుక్రవారం మండల వనరుల కేంద్రంలో మండల విద్యాధికారి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అన్ని పాఠశాలలో నాణ్యమైన మధ్యాహ్నం భోజనం విద్యార్థులకు అందించడంతో పాటు ఉపాధ్యాయులంతా విధిగా సమయపాలన పాటించాలని, అనుమతి లేనిదే ఉపాధ్యాయులెవరు పాఠశాలలకు గైర్హాజరు కాకూడదని సూచించారు. విద్యార్థుల సంఖ్యను పెంచి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని ఎంఇఓ పాండు కోరారు. ఈ సమావేశంలో బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రామలక్ష్మి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బస్టాండ్ ప్రధానోపాధ్యాయురాలు పద్మతో పాటు మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మండల కో ఆర్డినేటర్ సాయికుమార్, సీఆర్పీలు షేఖ్ అహ్మద్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారుల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం కృషి

**– ఆమనగల్లు ఎంపిడిఓ కుసుమమాధూరి**



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (నవంబర్ 22): మత్స్యకారుల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని ఆమనగల్లు ఎంపిడిఓ కుసుమమాధూరి అన్నారు. శుక్రవారం ఫిషరీస్ అధికారులు, ఆమనగల్లు మున్సిపల్ చైర్మన్ రాంపాల్‌నాయక్, వైస్ చైర్మన్ దుర్గయ్య , కమీషనర్ వసంతలతో కలిసి ఆమనగల్లు సురసముద్రం చెరువులో ఎంపిడిఓ చేపపిల్లలను వదిలారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆమనగల్లులో మత్స్యకారుల కుటుంబాలు చెరువులు. చేపల పెంపకం, విక్రయాలపైనే ఆధారపడి జీవిస్తున్నారని, వారికి ప్రభుత్వ పరంగా అందే సహాయ సహకారాలు అందించి ఆదుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ చెక్కల లక్ష్మణ్, మండల పరిషత్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సీఐని కలిసిన శ్రీనివాస్




యాచారం, మేజర్ న్యూస్ (నవంబర్ 22): యాచారం నూతన సీఐ గా నవంబర్ 2న బాధ్యతలు చేపట్టిన నర్సింహారావును కాంగ్రెస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్ శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు.సీఐని శాలువాతో సత్కరించిన బట్టు శ్రీనివాస్ మాట్లాడుతూ... శాంతి, భద్రతల విషయంలో పోలీసులకు తమ సహాయ సహకారాలు ఉంటాయని, నేరాల నియంత్రణ ప్రతి ఒక్కరి బాధ్యతగా ప్రజలు నడుచుకోవాలని, పోలీసులకు సహకరించాలని, యువత నేరాల పై అవగహన పెంచుకోవాలని, పోలీసులు ప్రజల అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు.

సూర్య
www.suryaa.com
శనివారం
23 నవంబర్ 2024

# రాష్ట్ర ప్రభుత్వ ప్రణాళిక సంఘం చైర్మన్ డాక్టర్ చిన్నారెడ్డికి జీ.ఓ 60ను అమలు చేయాలి



## వినతి పత్రం అందచేసిన ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి

రాజేంద్రనగర్ (మేజర్ న్యూస్ ) రాష్ట్ర ప్రభుత్వ ప్రణాళికా సంఘం చైర్మన్ డాక్టర్ చిన్నారెడ్డి ని ప్రజా ధర్బార్ లొ కలసి వినతి పత్రం అందచేసిన రాష్ట్ర కార్యదర్శి జైపాల్ రెడ్డి ఈ సందర్బంగా మాట్లాడుతూ రాజేంద్రనగర్ డివిజన పరిధిలో పనిచేస్తున్న కాంట్రాక్టు ,ఔట్ సోర్సింగ్ , కార్మికులు విధులు నిర్వహిస్తున్నారు. గత ప్రభుత్వం తేదీ:11/07/ 2021 నాడు %+శీ.వీం% నెంబర్ 60 ను విడుదల చేయడం జరిగింది.జీ.ఓ ప్రకారం వాటర్ సప్లై( పంప్ ఆపరేటర్స్) , సూపర్ వేజర్స్ లకు ?.19500/- లు, మరియు కంప్యూటర్ ఆఫరేటర్స్ లకు ?.22,750/- లు కనీస వేతనాలు అమలు చేయాలి. ఇప్పటివరకు కార్మికులకు ఇస్తున్నటువంటి కనీస వేతనాలు తక్కువగా ఇస్తున్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికులందరికీ కనీస వేతనాలు అమలు పర్చాలి.

అని గ్రేటర్ హైదరాబాద్ లో జీవించాలంటే కార్మికులు ఆర్థిక ఇబ్బందులకు గురై అప్పుల పాలు అవుతున్నారు అని వివరించడం జరిగింది.

తెలంగాణ రాష్ట్ర లోని గత ప్రభుత్వం జీ.ఓ 60ను విడుదల చేయడం మాత్రమే జరిగింది. కార్మికులకు అమలు పరచకుండా కార్మికులను మోసం చేయడం జరిగింది. రాష్ట్రంలోని ప్రజా పాలన ప్రభుత్వం అధికారంలోకి కార్మికులు తీసుకురావడం జరిగింది. ఈ యొక్క ప్రజాపాలనలో కార్మికులకు జీ.ఓ.నెంబర్ 60 ను అమలు చేసి అదే విదంగా 2021సం,, విడుదలైనప్పటి నుండి కార్మికులకు ఏరియర్స్ కూడా ఇవ్వాలని కోరడం జరిగింది.ఈ సందర్బంగా ప్రణాళిక సంఘం చైర్మన్ డాక్టర్ చిన్నారెడ్డి మాట్లాడుతూ తప్పకుండా మీరు ఇచ్చినటువంటి వినతి పత్రం సమస్యల మీద చర్చించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్మికులు శ్రీనివాసరెడ్డి, రాజు, బసవరాజ్, తదితరులు పాల్గొనడం జరిగింది.

# కాగజ్‌ఘట్ సీపీఎం గ్రామ శాఖ కార్యదర్శిగా యాదగిరి ఎన్నిక




మంచాల, మేజర్ న్యూస్ (నవంబర్ 22) : మండలంలోని కాగజ్‌ఘట్ గ్రామ సీపీఎం శాఖ కార్యదర్శిగా అదే గ్రామానికి చెందిన కందుకూరి యాదగిరి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో సీపీఎం పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు నిర్వహిస్తానన్నారు.

# సీఓపీడి కొరకు ఊపిరితిత్తుల (పల్మోనరీ) రీహబిలిటేషన్

**- ఊపిరితిత్తుల పనితీరుని జీవితము యొక్క క్వాలిటీని మెరుగుపరుచుట**

**- డా ప్రశాంత్ ముక్క, కన్సల్టెంట్ ఊపిరితిత్తుల నిపుణుడు పల్మనాలజిస్ట్, హైదరాబాద్**

హైదరాబాద్, మేజర్ న్యూస్ : క్రానిక్ అబ్స్ట్రక్టివ్ పల్మోనరీ డిసీజ్ (సీఓపీడి) అనేది ఒక దీర్ఘ-కాల ఊపిరితిత్తుల పరిస్థితి, ఇది ప్రపంచవ్యాప్తముగా లక్షలాది ప్రజలను ప్రభావితము చేస్తోంది. దీని లక్షణాలలో ఊపిరితిత్తులలో అడ్డగించబడిన ఎర్రబారిన గాలిద్వారాలు వుంటాయి,దగ్గు ఊపిరి తీసుకోవడములో ఇబ్బంది వుంటాయి. 2019 లోని ప్రపంచములోనే ఇబ్బంది కలిగించే (బర్డెన్) రోగపు అధ్యయనము ప్రకారము సీఓపీడి అనేది ప్రపంచవ్యాప్తముగా 212 మిలియన్ల ప్రజల మీద ప్రభావము చూపుతుంది. అందులో 55 మిలియన్ కేసులు భారతదేశములో వున్నాయి. భారతదేశములో ఇది మరణము సంభవింపజేసే కారణాలలో రెండవ ప్రధాన కారణము. సీఓపీడిని మేనేజ్ చేయడానికి ఇన్హలేషన్ థిరపీ అనేది అవసరము. ఊపిరితిత్తుల రీహబిలిటేషన్ అనేది అత్యంత తక్కువగా ఉపయోగించబడుతుంది, కానీ ఈ రోగము వలన ప్రతిరోజూ కలిగే ప్రభావాలను తగ్గించడానికి ఈ రీహబిలిటేషన్ అనేది అత్యంత ప్రభావంతముగా ఉపశమనము కలిగిస్తుంది. కాబట్టి ఇంకా చెప్పాలంటే, ఈ ప్రపంచ సీఓపీడి రోజున ఊపిరితిత్తుల పనితీరుని తెలుసుకోవడము'బీ దీని మీద ఫోకస్ పెట్టడమే కాక, ఈ రోగముతో బాధపడే వ్యక్తులు వారికి లభ్యతలో వున్న ఉపకరణాలు (టూల్స్) చికిత్సా పద్ధతులు (అప్రోచ్లు) గురించి తెలుసుకుని వుండడము అనేది అత్యంత ముఖ్యము. ఈ ఉపకరణాలు పద్ధతులు అనేవి ఆ వ్యక్తుల ఊపిరితిత్తుల ఆరోగ్యముకి సపోర్ట్ అందించి, వారి జీవితము యొక్క క్వాలిటీకి మొత్తము మీద సపోర్ట్ చేస్తాయి.

ఊపిరితిత్తుల రీహబిలిటేషన్ అంటే ఏమిటి?

ఊపిరితిత్తుల రీహబిలిటేషన్ అనేది పర్యవేక్షణ లో నిర్వహించబడే ఒక కార్యక్రమము. ఇందులో శిక్షణ పొందిన ఫిజియోథిరపిస్టులు పాల్గొంటారు. ఈ కార్యక్రమము సీఓపీడి వంటి ఊపిరితిత్తుల రోగములతో బాధపడే వ్యక్తులు ఊపిరి తీసుకోవడానికీ మెరుగ్గా జీవించడానికీ సహాయం చేస్తుంది. ఇది రోగులకు ఇచ్చే అవగాహనను, వ్యాయామాలను జీవన విధానపు మార్పులను కలిపిన కార్యక్రమం. పీఆర్ యొక్క ఉద్దేశ్యము ఊపిరితిత్తుల పనితీరుని మెరుగుపరచడం, మొత్తము మీద జీవితము యొక్క క్వాలిటీని మెరుగుపరచడం సాధారనంగా ఈ కార్యక్రమము 6-8 వారాలు నడుస్తుంది. ఇందులో ఊపిరి అందని పరిస్థితిని తగ్గించడానికీ, శారీరకమైన కార్యకలాపాలను పెంచేవీ మానసిక సంరక్షణను మెరుగుపరిచేవీ అయిన వ్యాయామాలు ఊపిరి తీసుకునే ప్రక్రియలను నేర్పిస్తారు. ఈ మల్టీ డిసిప్లినరీ అప్రోచ్ జీవితము క్వాలిటీని మెరుగుపరుస్తుంది, హాస్పిటలుకి వెళ్ళే విజిట్లను దీర్ఘ-కాలములో ఆరోగ్య సంరక్షణ ఖర్చులను తగ్గిస్తుంది. సీఓపీడి రోగులలో కనబడే తక్కువ శారీరకమైన కార్యకలాపాలు అధికమైన మరణాల రేట్లు ఊపిరితిత్తుల రీహబిలిటేషన్ యొక్క ప్రాముఖ్యతను నొక్కివక్కాణిస్తున్నాయి. పీఆర్ ఊపిరితిత్తుల పనితీరుని మెరుగుపరచడమే కాక, క్రమము తప్పకుండా వ్యాయామాలు చేస్తే కలిగే లాభాలను అందిస్తుంది. అంతేకాక, ఇందులో మెరుగైన మానసిక సంరక్షణ, మెరుగైన మూడ్ స్థిరత్వము మెరుగైన కార్డియోవాస్క్యులార్ ఆరోగ్యము లభిస్తాయి. పీఆర్ ప్రధానమైన సీఓపీడి



ట్రీట్మెంట్ లక్ష్యాలు అయిన %-% పెరిగిన వ్యాయామ టాలరెన్స్ మెరుగైన జీవితపు క్వాలిటీ ని ఈ క్రింది వాటి ద్వారా అందిస్తుంది.

వ్యాయామాల శిక్షణ: తట్టుకునే వ్యాయామాలు (నడక, సైక్లింగ్) బలము కొరకు ఇచ్చే శిక్షణ అనేది కండరముల పనితీరుని బలాన్ని మెరుగు పరుస్తుంది, రోగులకు ఊపిరి అందని పరిస్థితిని మేనేజ్ చేయడానికీ కార్యకలాపాల స్థాయిలను కాలము గడిచేకొద్దీ పెంచుతాయి.

ఊపిరి తీసుకునే ప్రక్రియలు: పర్స్ చేసిన పెదాలు మరియు డయాఫ్రమ్ ద్వారా ఊపిరి తీసుకోవడం అనేవి ఊపిరితిత్తుల సామర్థ్యాన్ని పెంచుతాయి, ఊపిరి అందని పరిస్థితిని క్రమబద్ధము చేస్తాయి.

ఎడ్యుకేట్ చేయడం కౌన్సెలింగ్ ఇవ్వడం: రోగులు సీఓపీడి మేనేజ్మెంట్ గురించి నేర్చుకుంటారు, ఇందులో మెడికేషన్ ఉపయోగము, ఆక్సీజన్ థిరపీ, ఆ రోగముని తట్టుకోవడానికి అవసరమైన స్ట్రాటజీలు రోగులు వారి ఆరోగ్యాన్ని కాపాడుకునే విధంగా ఎంపవర్ చేస్తారు.

# చేపల పెంపకంతో మత్స్యకారులకు జీవనో పాధి కలుగుతుంది

★జల్ పల్లి చెరువులో చేపలను వదులుతున్న కౌన్సిలర్లు, చేపల పెంపకం దారులు





జల్ పల్లి, మేజర్ న్యూస్ (నవంబర్ 22):చేపల పెంపకంతో మత్స్యకారులకు జీవన ఉపాధి కలిగి, ఆర్థికంగా ఎదుగుతారనికౌన్సిలర్లు బుదుమల యాదగిరి, షేక్ అఫ్జల్ అన్నారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం అందించే ప్రోత్సాహాన్ని చేపల పెంపకం దారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.జల్ పల్లి మున్సిపాలిటీ పరిధిలోని పెద్ద చెరువులో జిల్లా మత్స్య సహకార సంస్థ ఉచితంగా అందజేసిన 55 వేల చేప పిల్లలను కందికల్ గేట్ మత్స్యకార సహకార సంఘం, శ్రీరామ కాలనీ పిష్ అసోసియేషన్ సభ్యులతో కలిసి చెరువులో చేప పిల్లలను వదిలారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లు బుడమాల యాదగిరి, షేక్ అఫ్జల్ మాట్లాడుతూ. ప్రభుత్వం 55 వేల చేప పిల్లలను ఉచితంగా చేపల పెంపకదారులకు పంపిణీ చేసిందన్నారు. ప్రభుత్వం అందించే ప్రోత్సాహాన్ని అందిపుచ్చుకొని చేపలను పెంపు చేసుకోవాలన్నారు. చేపలు విక్రయించగా వచ్చిన ఆదాయంతో ఆర్థికంగా బలపడాలని కోరుకున్నారు. చెరువులోకి చేపలు పట్టడానికి వెళ్లినప్పుడు అనుకోకుండా జరిగే ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. సెక్యూరిటీ వస్తువులను ధరించి చేపల కోసం వేటకు వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యకార సహకార సంఘం అధికారిణి పూర్ణిమ, చేపల పెంపకం దారులు బైరి వినోద్, ఆనందేసి ఆనంద్ ,తుమ్మరి విజయ్, రాపోలు శ్రీనివాస్ ,మహేందర్, జామ రాజు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డుకు మరమ్మతులు చేయాలి

★ సీపీఎం జిల్లా నాయకులు గోరెంకల నర్సింహ

★ సీపీఎం ఆధ్వర్యంలో ధ్వంసమైన రోడ్డు పరిశీలన



మంచాల, మేజర్ న్యూస్ (నవంబర్ 22) : తిప్పాయిగూడ- ముకునూర్ గ్రామాల మధ్య ద్వంసమైన రోడ్డుకు మరమ్మతులు చేయాలని సీపీఎం జిల్లా నాయకులు గోరెంకల నర్సింహ డిమాండ్ చేశారు. శుక్రవారం సీపీఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ద్వంసమైన రోడ్డును పరిశీలించారు. ఈ సందర్భంగా గోరెంకల నర్సింహ మాట్లాడుతూ.. గత ఆరు సంవత్సరాలుగా తిప్పాయిగూడ- ముకునూర్ గ్రామాల మధ్య రహదారి పూర్తిగా గుంతలమయంగా మారి, కంకర తేలడంతో వాహనదారులు, ప్రయాణికులు నానా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. గతంలో ఆరుట్ల నుండి చౌటుప్పల్ వెళ్లె బస్సు ఈ దారి గుండానే వెళ్లేదని, ప్రస్తుతం రోడ్డు గుంతలమయంగా మారి, రాకపోకలకు ఇబ్బంది కలగడంతో బస్సును కూడా ఆపేశారని తెలిపారు. ఈ దారి గుండా పర్యాటక ప్రాంతాలైన సరళమైసమ్మ దేవాలయం, రాచకొండ గుట్టలు ఉండడంతో నిత్యం ప్రయాణికులతో ఈ దారి రద్దీగా ఉంటుందన్నారు. కావునా ప్రభుత్వం స్పందించి ఈ దారికి మరమ్మత్తులు చేసి బస్సు సర్వీసును పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఆవుల యాదయ్య, గ్రామ శాఖ కార్యదర్శి బుర్రి సుధాకర్, నాయకులు ఐలయ్య, బాలకృష్ణ, ఆవుల కృష్ణయ్య, ప్రశాంత్, జెనిగె కిష్టయ్య, చెక్క కుమార్, చరణ్ తదితరులు ఉన్నారు.